జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ రాష్ట్రంలో పలు విభాగాల్లో పనిచేయుటకు
జిల్లా స్టాఫర్లు
నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు
మండల రిపోర్టర్లు
ఆసక్తి, అనుభవం గల వారు సంప్రదించగలరు
సంప్రదించండి
77801 85674

RNI NO.TGTEL/25/A5224
# జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
తెలంగాణ రాష్ట్రంలో పలు విభాగాల్లో పనిచేయుటకు
జిల్లా స్టాఫర్లు
నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు
మండల రిపోర్టర్లు
ఆసక్తి, అనుభవం గల వారు సంప్రదించగలరు
సంప్రదించండి
77801 85674

కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 241 శనివారం, సెప్టెంబర్ 19 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

### ఉద్యోగం పెద్దపల్లిలో.. మకాం ఇతర జిల్లాల్లో!

## హెచ్‌ఆర్‌ఏపై తేలాల్సిన లెక్క




**పెద్దపల్లి జోర్దార్ నిఘ విభాగం**

పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది అధికారులు, ఉద్యోగులు జిల్లా కేంద్రం, డివిజన్, మండల పరిధిలో నివాసం ఉండకుండా ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా పంచాయతీ అధికారి వరంగల్ నుంచి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మంచిర్యాల నుంచి, డిప్యూటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, మండల రెవెన్యూ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి తదితరులు కరీంనగర్ నుంచి రాకపోకలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మండల పరిషత్ అధికారి సుల్తానాబాద్ నుంచి రాకపోకలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో విధులు నిర్వహించే ప్రాంతంలో నివాసం ఉండని వారికి హెచ్‌ఆర్‌ఏ చెల్లిస్తున్నారా? ఎంతమందికి చెల్లిస్తున్నారు? అనే వివరాలను జిల్లా కలెక్టర్ స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ప్రభుత్వ వాహనాలు, వాహన భత్యాల వినియోగంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్యాక్సీ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలకే భత్యాలు చెల్లిస్తున్నారా? సొంత నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలకు కూడా చెల్లింపులు జరుగుతున్నాయా? బినామీ పేర్లతో వాహనాలు చూపిస్తున్నారా? అనే అంశాలను తేల్చాలని కోరుతున్నారు. వాహనాల జీపీఎస్ ట్రాకింగ్ వివరాలు, కార్యాలయాల సీసీ కెమెరాల రికార్డులను పరిశీలిస్తే అధికారులు, ఉద్యోగుల వాస్తవ రాకపోకలు, హాజరుపై స్పష్టత వస్తుందని అంటున్నారు. గ్రామాల్లో అందుబాటులో ఉండాల్సిన కొంతమంది పంచాయతీ కార్యదర్శులు అసలు గ్రామాల్లో ఉండటం లేదనే ఆరోపణలపైనా సమగ్ర విచారణ చేపట్టి, ప్రజాధనం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### మాట ఇచ్చి మూడేళ్లయినా.. సమగ్ర శిక్ష ఉద్యోగుల

# సమస్యలకు మోక్షమెప్పుడు?

- ఏకాశీల పార్క్ సాక్షిగా ఇచ్చిన 'వంద రోజుల' హామీ ఏమైంది?
- క్రమబద్ధీకరణ, పే స్కేల్, హెల్త్ కార్డులు, ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్

**హనుమకొండ జోర్దార్ నిఘా విభాగం**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాశాఖ కార్యక్రమాల అమలులో కీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ఎప్పుడు పరిష్కారమవుతాయన్న ప్రశ్న తలెత్తుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న సుమారు 22 వేల మంది ఉద్యోగులు ఏళ్లుగా ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహిస్తున్నారని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర బాధ్యుడు గోవిందు నరేష్ తెలిపారు.

**మూడేళ్ల క్రితం ఇచ్చిన హామీ ఏమైంది?**

2023 సెప్టెంబర్ 13న హనుమకొండలోని ఏకాశీల పార్క్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టిన సమయంలో నాటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధర్నా శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారని నరేష్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఆ హామీ ఇచ్చి మూడేళ్లు పూర్తయినా సమస్యలు పరిష్కారం కాలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో రోజులు గడిచినా తమ సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

**క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూపులు**

దశాబ్దాలుగా కాంట్రాక్ట్, తాత్కాలిక విధానంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని సంఘం డిమాండ్ చేస్తోంది. సుప్రీంకోర్టు ఉమాదేవి కేసు తీర్పు స్ఫూర్తితో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అర్హత కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం ప్రత్యేక విధానం రూపొందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టు జగజిత్ సింగ్ కేసులో పేర్కొన్న 'సమాన పనికి సమాన వేతనం' సూత్రాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకే విధమైన బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ తమకు తక్కువ వేతనాలు అందుతున్నాయని,




క్రమబద్ధీకరణ పూర్తయ్యే వరకు పూర్తి స్థాయి వేతన శ్రేణిని అమలు చేయాలని కోరుతున్నారు.

**కనీస వైద్య సదుపాయాలూ కరవే**

క్షేత్రస్థాయిలో విద్యాశాఖ విధులు నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా తిరిగే సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వైద్య భద్రత కూడా లేదని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. అనారోగ్యం లేదా ప్రమాదం జరిగినప్పుడు వైద్య ఖర్చులను సొంతంగా భరించాల్సి వస్తోందని తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో తమకు ఆరోగ్య కార్డులు అందించాలని డిమాండ్ చేసింది. వేలాది మంది మహిళా ఉద్యోగులకు నిబంధనల ప్రకారం ప్రసూతి సెలవులు కల్పించాలని కోరింది. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ లేదా అనారోగ్యంతో ఉద్యోగులు మరణించిన సందర్భాల్లో వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.10 లక్షల పరిహారం చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేసింది.

**22 వేల కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకం**

సమగ్ర శిక్ష పరిధిలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 22 వేల మంది ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని గోవిందు నరేష్ కోరారు. ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, ఆరోగ్య కార్డులు, ప్రసూతి సెలవులు, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి అంశాలపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏకాశీల పార్క్ వద్ద ఇచ్చిన హామీకి మూడేళ్లు పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని గోవిందు నరేష్ హెచ్చరించారు.

### తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్ నీటి నిల్వలు

# భారీగా తగ్గాయి



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** తెలంగాణ ప్రజల ముందున్న ఎల్‌నినో సమస్యను అత్యంత తీవ్రంగా చూడాల్సిన అవసరం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఎన్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై లఘు చర్చ మొదలైంది. మంత్రి ఉత్తమ్ చర్చను ప్రారంభించి ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యం కావడం, వర్షాల మధ్య విరామాలు పెరగడం జరుగుతోందన్నారు. దీని ప్రభావంతో జలాశయాలు, చెరువుల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయని తెలిపారు. రైతుల పంటలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ప్రజల తాగునీటి భద్రతపై ఒకేసారి ఒత్తిడి ఏర్పడుతోందన్నారు.ముఖ్యంగా విత్తనాలు వేసే కీలక సమయంలో వర్షం పడకపోవడం రైతుకు ప్రకృతి సమస్య మాత్రమే కాదని.. రైతు పెట్టుబడి, అప్పులు, కుటుంబ భవిష్యత్తుతో ముడిపడిన జీవన్మరణ సమస్య అని మంత్రి చెప్పుకొచ్చారు. అందుకే ఈ అంశంపై రాజకీయ ఆరోపణలు కాకుండా.. వాస్తవ గణాంకాలు, శాస్త్రీయ ఆధారాలతో చర్చ జరగాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. గత ఏడాది ఇదే సమయానికి కృష్ణా బేసిన్‌లోని మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల లైవ్ స్టోరేజ్ సుమారు 333 టీఎంసీలు ఉందని.. ఈ ఏడాది అదే సమయానికి లైవ్ స్టోరేజ్ సుమారు 160 టీఎంసీలకు పడిపోయిందన్నారు. అంటే గత ఏడాదితో పోలిస్తే భారీగా నీటి నిల్వ తగ్గిందని తెలిపారు. ఈ పరిస్థితి రైతుల సాగునీటితో పాటు తాగునీటి భద్రతపైనా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో తాగునీరు, సాగునీరు, విద్యుత్ అవసరాలను సమన్వయం చేయాల్సిన పరిస్థితి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

### ప్రజల కోసం కట్టిన దవాఖానాలు..

# ప్రారంభానికి ఎందుకీ జాప్యం?

**హుజురాబాద్ జోర్దార్ నిఘా విభాగం**

గ్రామీణ ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాలు సిద్ధమై నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలు వినియోగంలోకి రాకపోవడంతో ప్రజలకు కొత్త వసతుల ప్రయోజనం అందడం లేదు. ప్రస్తుతం పలు గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది పంచాయతీ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ భవనాల్లోని పరిమిత స్థలాల్లోనే సేవలు అందిస్తున్నారు. గర్భిణుల ఆరోగ్య పరీక్షలు, ప్రాథమిక వైద్యం, ఇతర ఆరోగ్య సేవల కోసం వచ్చే వారికి సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వైద్య సిబ్బందికి కూడా విధులు నిర్వహించేందుకు అనువైన వాతావరణం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని సింగపూర్, పెద్దపాపయ్యపల్లి, చెల్పూర్, చల్లూరు, కాచాపూర్, హుజూరాబాద్ మామిండ్లవాడ, గణేశ్‌నగర్ ప్రాంతాల్లో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాల భవనాలు దాదాపు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. రంగులు, ఇతర పనులు పూర్తయి వినియోగానికి అనువుగా ఉన్నప్పటికీ ప్రారంభం కాకపోవడంతో భవనాలు ఖాళీగా ఉన్నాయి. ఇప్పలనర్సింగాపూర్, కనుకులగిద్ద, పోతిరెడ్డిపేట, కోరపల్లి ప్రాంతాల్లో మాత్రం నిర్మాణ పనులు ఇంకా పూర్తికావాల్సి ఉంది.సిద్ధంగా ఉన్న కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రక్రియ ముందుకు సాగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎవరిని ఆహ్వానించాలనే అంశం కూడా జాప్యానికి కారణమవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




హుజూరాబాద్‌లో ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉండటం, అధికార పార్టీకి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉండటంతో ప్రోటోకాల్ అంశంపై అధికారులు సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తోంది.ఇదే సమయంలో సమీప ప్రాంతాల్లో సిద్ధమైన ఆరోగ్య కేంద్రాలు ప్రారంభమై ప్రజలకు సేవలు అందుతున్న నేపథ్యంలో హుజూరాబాద్‌లో మాత్రం ఎందుకు ఆలస్యం జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలను ఖాళీగా ఉంచకుండా వెంటనే ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై డిప్యూటీ డీఎంహెచ్‌వోను సంప్రదించగా, త్వరలోనే ఆరోగ్య ఉపకేంద్రాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# హుజురాబాద్‌లో గణనాథుడికి

## మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు



**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిధి:** హుజురాబాద్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మారుతి నగర్ 6వ వార్డులో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్ద గణనాథుడిని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపల్లి రమేష్, సొల్లు సునీత, గోస్కుల రాజ్‌కుమార్, గణేష్ యూత్ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో

## నాసిరకం కోడిగుడ్లపై ఆందోళన



**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:** కేటీదొడ్డి మండల కేంద్రంలోని ఓ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పంపిణీ చేస్తున్న కోడిగుడ్ల నాణ్యతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం నెలకోసారి ఇవ్వాల్సిన గుడ్లను సుమారు 50 రోజులకు ఒకసారి మాత్రమే అందిస్తున్నారని ఆరోపించారు. అధికారులు గుడ్ల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించి, లోపాలు ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# లయన్స్ క్లబ్ సభ్యులు

జయహే.. జయహే లయన్స్ క్లబ్ !..
మీకుంది దశాబ్దాలా చరిత్ర!..
మహా వృక్షమై ఎదిగిన ఘనత..
ఐక్యమత్యమై కదిలే ఆర్ద్రత...
జనం మనం ఒకటే అంటూ సాగిపోయే తత్వం!..
సమతా సౌభ్రాతృత్వం చాటుతున్న మంచితనం...
ఒకే జాతి ఒకేనీతి కులం లేదు మతం లేదు
మానవత్వమే అందరికి..అంటూ సాగిపోయే దళం!..

దినాలు దొర్లిన.. దారులు మారినా..
పరిస్థితులు తారుమారయినా...
అదేనడక అదేనడత..అదేనవ్వు అదే చైతన్యంతో...
ఇప్పటికీ ఎప్పటికీ చెదరని మనుసున్నమనుషులు...
లయన్స్ క్లబ్ సభ్యులు!..
విధాన విలువలతో ప్రధాన పరుగులతో
మానవత్వపు వెలుగులో నడిపించే ప్రధాతలు
మన లయన్స్ క్లబ్ విధాతలు!..
ఆపదలో చిక్కుకున్న అభాగ్యాలను అనాధలను
ఆదుకునే ఆపద్బాంధవులు!..

త్యాగమై భూత వార్తమాన భవిష్యత్ లో
బాధ్యతనెరిగి నడుస్తారు!...
కొందరి మనుగడకు మరింత దగ్గరై ఉంటారు!...
అన్నీటిని అధికమించి అడుగులువేస్తారు!..
వాస్తవరూపంలో స్థిరంగా ధృడంగా...
మానసిక సంకల్ప బలంతో ఉంటారు!..
పిడికిలంతా ధైర్యం మిస్తే కొండల్ని పిండిచేస్తారు!..
ఓ మహా సైన్యమై ముందడుగు వేస్తారు!...

మేమున్నాం మీవెంట!...
పదపదమంటూ.. సాగిపోతారు...
అడ్డంకాలు అవస్థలు ఎన్నిచుట్టేసిన...
తెగింపుతో ముందుకు అడుగులు వేస్తారు!...
ప్రగతిలేని ప్రాంతానా ప్రభవించే హృదయాలు...
జనంకొరకు బతికే లయన్స్ క్లబ్ సభ్యులు!...
విలువైన నీతి తెలిపి నడక నడత రీతి తెలిపి
చక్కంగా బతుకమని నేర్పుతారు!...
దగాపడిన జనజీవనంలో ధైర్యం నింపుతారు!...

అడుగడుగునా అంతరాలు ఎదురైనా...
ఆదుకునే మానవత్వము దారి చూపుతుంది!...
స్వార్థ పరుల క్రీడలల్లో బలి అగుచున్న జనాన్నీ...
ఆదుకుంటుంది.. ఆశ్రయం ఇస్తుంది!..
నిత్యం సేవాఉద్యమ బాటలో నడుస్తారు!..
సమైక్యత సమగ్రత మానవీయత ఆయుధాలతో...
అవస్థలో నలుగుతున్న అబాగ్యుల వ్యవస్థను...
మార్చుడాన్నికి వచ్చినా దళం లయన్స్ క్లబ్ సభ్యులు!..
నాలు దిశల తిరుగుతూ బడుగుజనం...
బతుకులో వెలుగులునింపే జయకేతనజెండాతో
లయన్స్ క్లబ్ దళమై కదులుతుంది!!...

**అంబటి నారాయణ**
**నిర్మల్**
**9849326801**

# టిబి రోగులకు పోషణ కిట్ల పంపిణీ



**హన్మకొండ జోర్దార్ ప్రతినిధి:** టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా హన్మకొండ టిబి ఆసుపత్రిలో శుక్రవారం 10 మంది టిబి రోగులకు పోషణ కిట్లను పంపిణీ చేశారు. టిబి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పసుల రవి సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఒక టిబి రోగిని ఆరు నెలల పాటు దత్తత తీసుకుని పోషకాహారం, మానసిక ధైర్యం అందిస్తే వారు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పది మంది రోగులకు పోషణ కిట్లను అందించేందుకు ముందుకు వచ్చిన డా. పసుల రవిని అభినందించారు.
కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఇన్‌చార్జి జిల్లా క్షయ నివారణ అధికారి డా. పి. ప్రదీప్ రెడ్డి, ఆర్ఎంఓ వెంకటరమణ, టిబి కోఆర్డినేటర్లు కిరణ్, నగేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ విజయ్, స్టాటిస్టికల్ అసిస్టెంట్ సంతోష్, కౌన్సిలర్ రాపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు ‘ఆరు లక్షల’ రేటు!

- పేదలకు దక్కాల్సిన భూములు పరుల పరం?
- రెవెన్యూ అధికారుల మౌనంపై ప్రశ్నలు..

రహదారి పక్కన భూములకూ హద్దులు




**గోదావరిఖని జోర్దార్ ప్రతినిధి:** గ్రామ పంచాయతీ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములు అక్రమంగా అమ్మకాలకు గురవుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గ్రామంలో భూమిలేని నిరుపేదలు, కడు పేదలు, గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలు ఎంతోమంది ఉన్నప్పటికీ.. వారికి ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూములు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ భూములను భూమిలేని పేద కుటుంబాలకు కేటాయించి, వారు సాగు చేసుకుంటూ జీవించేలా చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. ఎకరాకు రూ.6 లక్షల చొప్పున అమ్మకాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారి పక్కన ఉన్న విలువైన ప్రభుత్వ భూములు సైతం అమ్మకాలకు గురవుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. గోదావరిఖనికి చెందిన ఓ వ్యక్తి పట్టా లేని సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఎకరాకు రూ.6 లక్షల చొప్పున విక్రయానికి పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఇతర ప్రాంతాలకు చెందిన కొందరు వ్యక్తులు ఆ భూములను కొనుగోలు చేసినట్లు, వాటికి హద్దులు సైతం ఏర్పాటు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.

**పదవిలో ఉండి.. ప్రభుత్వ భూములపై కన్నా?**

గ్రామ శాఖ అధ్యక్షుడిపై కూడా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమిని సదయ్య అనే వ్యక్తికి విక్రయించి సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు ఉండగా, మరో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ భూములు యథేచ్ఛగా చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నా రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేయడం, ఇతర ప్రాంతాల వ్యక్తులు వాటిని కొనుగోలు చేయడం వంటి పరిణామాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.మంత్రి అనుచరుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి!ప్రభుత్వ భూముల అమ్మకాల్లో ఎక్కువ భాగం మంత్రి అనుచరుల ప్రమేయంతోనే జరుగుతోందని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ప్రభుత్వ భూముల వివరాలు, వాటి హక్కులు, విక్రయాలకు సంబంధించిన పత్రాలు, భూ రికార్డులను అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జమ్మికుంటలో సెర్ప్ కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్ష



**జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి:** మండల సమాఖ్య కార్యాలయంలో సెర్ప్ కార్యక్రమాల అమలు, గ్రామ సంస్థల భవనాల నిర్మాణ ప్రగతి, ఫార్మ్ పాండ్స్, గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళిక (వీపీఆర్పీ), జీవనోపాధి కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి డీఆర్డీఓ, డీఆర్డీఏ శ్రీమతి గీత, డీపీఎం (ఐబీ) కరుణాకర్ హాజరై మండలంలో అమలవుతున్న కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. గ్రామ సంస్థల భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు, ఫార్మ్ పాండ్స్, ఇతర జీవనోపాధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.అదేవిధంగా గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళికపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. గ్రామస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో వాటిని గ్రామాభివృద్ధి ప్రణాళికలో అనుసంధానం చేసే విధానాన్ని వివరించారు.క్రియాశీలక వనరుల వ్యక్తుల ద్వారా మండల సమాఖ్య భవిష్యత్ దృష్టిపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. సభ్యుల జీవనోపాధి అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, ఆర్థిక సాధికారతతో పాటు రాబోయే సంవత్సరాల్లో సాధించాల్సిన లక్ష్యాలపై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో మండల సమాఖ్య పదాధికారులు, కార్యనిర్వాహక సభ్యులు, మండల ఏపీఎం కొమురయ్య, సంబంధిత సీసీలు, సీఆర్పీలు, శ్రీనిధి సిబ్బంది పాల్గొన్నారు.
స్వయం సహాయక సంఘాలు, గ్రామస్థాయి సంస్థల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

# మహాగణపతిని దర్శించుకున్న పోలీస్ కమిషనర్



- నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి
- సీపీ గౌష్ ఆలం

**హుజురాబాద్ జోర్దార్ ప్రతినిది:** హుజురాబాద్ పట్టణంలోని మారుతీనగర్‌లో ఏర్పాటు చేసిన మహాగణపతిని కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుడు రాకేష్ శర్మ వేద ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.
మహాగణపతిని దర్శించుకున్న సీపీ గౌష్ ఆలంను గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. మండపం వద్ద చేసిన ఏర్పాట్లపై సీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవరోధాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. పోలీస్ శాఖ అందించే సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ వి. మాధవి, టౌన్ సీఐ టీ. కరుణాకర్, రూరల్ సీఐ వి. శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపెల్లి రమేష్, నాయకులు నల్ల సుమన్, నల్ల బాలరాజు, నిర్వాహకులు వినయ్, సతీష్, శ్రీనివాస్, శ్రీకాంత్, నరేష్, వరప్రసాద్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కుటుంబ భూదోపిడిపై

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేణికుంట్ల అశోక్



**హసన్‌పర్తి జోర్దార్ ప్రతినిధి:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు, వారి అనుచరులు భూ అక్రమాలకు పాల్పడ్డారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేణికుంట్ల అశోక్ ఆరోపించారు. శుక్రవారం ఎర్రగట్టుగుట్ట కళ్యాణ మండపంలో 65,66,1డివిజన్ అధ్యక్షులు నేదునూరి సునీల్ ,గొర్రె కిరణ్, చిర్ర రామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలంగాణ ఉద్యమ సమయంలో నీళ్లు, నిధులు,నియామకాల కోసం రాష్ట్రాన్ని సాధించుకోవాలని చెప్పిన కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాత భూకబ్జాలు, దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు.ఎర్రవల్లి, మర్కుక్ ప్రాంతాల్లో అసైన్డ్, భూములు,చెరువు శిఖం, ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుని ఫార్మ్‌హౌస్‌లుగా మార్చుకున్నారని ఆరోపించారు.ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని రైతుల భూముల్లో అక్రమ మార్పులు చేశారని,కేసీఆర్ కుటుంబం,బినామీల పేర్లపై ఉన్న భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని,ధరణిలో జరిగిన అక్రమ మార్పులను రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని, అక్రమంగా సంపాదించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగళ్ళపల్లి తిరుపతి, అరెల్లి వెంకటస్వామి,పోరిక పూల, బత్తుల స్వాతి, జన్ను అశోక్ యూత్ కాంగ్రెస్, ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్



**హైదరాబాద్ ,జోర్ధార్ ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గజిటెడ్, నాన్ గజిటెడ్, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ డిమాండ్ చేశారు.
శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2007 పీఆర్సీకి మెరుగైన 50 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లుల కోసం నెలకు రూ.2 వేల కోట్లు విడుదల చేయాలని, 2004 తర్వాత అమల్లోకి వచ్చిన సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌ను సమర్థంగా అమలు చేసి ఉద్యోగులు తమ జేబు నుంచి ఖర్చు చేయకుండా వైద్య సేవలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టరేట్‌లలో పెండింగ్‌లో ఉన్న వాలంటరీ రిటైర్మెంట్ దరఖాస్తులను పరిష్కరించాలని, బదిలీలు, ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ తదితరులను కోరారు.

# ఫ్లెక్సీ షాపు యజమాని ఆత్మహత్య



**హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:** హనుమకొండ నయీంనగర్‌లో ఫ్లెక్సీ షాపు యజమాని పెద్దబోయిన గణేష్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. షాపులో ఎవరూ లేని సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం.గణేష్‌కు భార్య రమ్యశ్రీ, ఇద్దరు కుమార్తెలు తన్ను సాయిశ్రీ, సాయిస్ఫూర్తి ఉన్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గణేష్ ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.గణేష్ కష్టపడి పనిచేసే వ్యక్తిగా స్థానికులు పేర్కొన్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తులు విషాదంలో మునిగిపోయారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నోముల రామారావు



**చింతూరు జోర్దార్ బ్యూరో:** కూనవరం మండలానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు నోముల రామారావును రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించిన సందర్భంగా మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గత 45 ఏళ్లుగా పార్టీ అభివృద్ధికి నోముల రామారావు చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తల సమస్యల పరిష్కారంలో ముందుండి, పార్టీ కార్యక్రమాలకు అండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కరక పవన్ కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయం సుధారాణి, యువ మోర్చా అధ్యక్షుడు పూణెం సురేష్, దళిత మోర్చా అధ్యక్షుడు కొవ్వాల రాజా, జిల్లా కార్యదర్శి నోముల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు చూడబోయిన వెంకటేశ్వర్లు, పాయం వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాతో దెబ్బతిన్న చెరువు కట్ట

**జోర్దార్ ప్రతినిధి కాటారం :** రూరల్ మహా ముత్తారం మండలంలోని పోలారం చెరువు కట్ట ఇసుక అక్రమ రవాణా మూలంగా దెబ్బతిన్న చెరువు కట్ట పట్టించుకునే నాధుడు లేక ఇసుక ట్రాక్టర్లు పోవడంతో చెరువుగట్టు ప్రధాన రహదారి కావడంతో చెరువు కట్ట గుంతల మయంగా రోజు రోజుకు తగ్గుతూ వస్తుంది ఇసుక అక్రమ రవాణాలను అరికట్టాలని చెరువు కట్టను మరమ్మత్తులు చేయించాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు ఇలాగే నడిస్తే చెరువు కట్ట తెగి ప్రమాదానికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎమ్మార్వో అధికారులు తెలుసుకొని మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు, ఇసుక ట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని స్థానిక స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



- రామగిరి మండల స్థాయి సమీక్షలో కలెక్టర్ కోయ శ్రీహర్ష
- గ్రామ సభల్లో 318 రకాల పనుల్లో అవసరమైనవి గుర్తించాలి.. 15 రోజులకు ఒకసారి కూలీలకు వేతనాలు

**రామగిరి,(జోర్దార్ ప్రతినిధి):** రామగిరి మండలంలో వివిధ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమగ్ర సమీక్ష నిర్వహించారు. శుక్రవారం జరిగిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శాఖల వారీగా పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని పేర్కొన్నారు.

**వీఓ భవన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్**

లొంకకేసారం గ్రామంలో వీఓ భవన నిర్మాణానికి పాత పాఠశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని వినియోగించేందుకు అనుమతి ఇవ్వాలని సర్పంచ్ కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అదే స్థలంలో భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని ఏఈపీఆర్ వరలక్ష్మిని ఆదేశించారు.

**15 రోజులకు ఒకసారి కూలీలకు వేతనాలు**

వీబీజీ రామ్‌జీ కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పథకంలో మాదిరిగా కూలీల వేతనాల చెల్లింపుల్లో జాప్యం లేకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి చెల్లింపులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆగస్టు 28, 2026 వరకు పెండింగ్‌లో ఉన్న కూలీ వేతనాలన్నీ విడుదల చేసినట్లు వెల్లడించారు. గ్రామ సభల్లో 318 రకాల పనుల్లో ఆయా గ్రామాలకు అవసరమైన, అనుకూలమైన పనులను సర్పంచ్‌లు గుర్తించి ప్రతిపాదించాలని సూచించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసి అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

**రద్దైన ఇళ్లకు మళ్లీ అవకాశం**

గతంలో ఇళ్ల నిర్మాణానికి మంజూరు పొంది అనంతరం రద్దు చేసుకున్న లబ్ధిదారులకు తిరిగి అవకాశం కల్పించాలని రత్నాపూర్ సర్పంచ్ కోరారు. సంబంధిత లబ్ధిదారుల పేర్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటే పరిశీలించి అవకాశం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్, డిప్యూటీ సీఈఓ ఆకుల సంజీవరావు, ఎంపీడీఓ శైలజారాణి, డీఎల్‌పీఓ కొమురయ్య, ఎమ్మార్వో సుమన్, రామగిరి ఎస్సై శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, సింగిల్ విండో చైర్మన్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గేటు మీటింగ్‌కే గేట్లు వేసిన కార్మికుడు!

- "కాలు లేకున్నా సర్వీస్ ఇస్తారా..? ముందు అన్ఫిట్ సమస్య తీర్చండి"
- మందమర్రి ఏరియా కాసిపేట--1 ఇంక్లైన్‌లో ఐఎన్టీయూసీ గేట్ మీటింగ్ అడ్డుకున్న కార్మికుడు
- రెండేళ్ల కాలయాపన.. రెండు బోర్డులు.. అన్ఫిట్ శాతం తక్కువేనంటూ కార్మికుల ఆవేదన
- 46 రోజుల సమ్మె చేసిన మాకే ఈ దుస్థితా?
- తెలంగాణ కోసం పోరాడాం.. ఓట్లేసి గెలిపించాం.. ఇప్పుడు మా సమస్యలపై మాట్లాడేదెవరు?




**సింగరేణి జోర్దార్ ప్రతినిధి:** ఎమ్మెల్యేలు, మంత్రులుగా ఉన్నా మెడికల్ అన్ఫిట్‌పై అసెంబ్లీలో గళం లేదంటూ కార్మికుల ఆగ్రహం
100 శాతం అన్ఫిట్ హామీ ఏమైంది? రెండేళ్ల తర్వాతా అదే నిర్లక్ష్యమా?

సింగరేణి కార్మికుల వారసత్వ ఉద్యోగాల విషయంలో నెలకొన్న అసంతృప్తి మరోసారి బహిర్గతమైంది. మందమర్రి ఏరియా కాసిపేట--1 ఇంక్లైన్ వద్ద ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు వచ్చిన గేట్ మీటింగ్‌ను ఓ కార్మికుడు అడ్డుకోవడం కలకలం రేపింది. తనకు కాలు పూర్తిగా లేకపోయినా మెడికల్ ఇన్వాల్యుయేషన్ చేయకుండా సర్వీస్ విధులు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన కార్మికుడు.. "కార్మికులకు న్యాయం చేయలేని మీరు ఇక్కడ గేట్ మీటింగ్ పెట్టాల్సిన అవసరం లేదు.. వెళ్లిపోండి" అంటూ నాయకులను కార్మికుల సమక్షంలోనే నిలదీశాడు.

**46 రోజుల సమ్మె చేశాం.. ఇప్పుడు మా పరిస్థితి ఇదేనా?**

తెలంగాణ ఉద్యమ సమయంలో 46 రోజుల పాటు సమ్మెలో పాల్గొని రాష్ట్ర సాధన కోసం పోరాడిన కార్మికుల త్యాగాలను ప్రస్తావిస్తూ ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. తెలంగాణ వచ్చిన తర్వాత తమ కుటుంబాలకు భరోసా వస్తుందని ఆశిస్తే.. ప్రభుత్వాలు మారినా సింగరేణి కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని వాపోయాడు. "మమ్మల్ని నమ్మించి ఓట్లు వేయించుకుని ఉన్నత పదవుల్లోకి వెళ్లిన నాయకులు.. ఇప్పుడు మా సమస్యలపై ఎందుకు మాట్లాడటం లేదు?" అని ప్రశ్నించాడు.

**కోల్‌బెల్ట్ నుంచి గెలిచిన నేతలు ఎక్కడ?**

సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేలు, మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు మెడికల్ అన్ఫిట్ సమస్యపై అసెంబ్లీలో గళమెత్తాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని మండిపడుతున్నారు.

**100 శాతం హామీ.. అమలులో మాత్రం కోత?**

గత ప్రభుత్వ హయాంలో సింగరేణిలో మెడికల్ ఇన్వాల్యుయేషన్ ద్వారా పెద్ద సంఖ్యలో కార్మికులను అన్ఫిట్ చేసిన పరిస్థితి ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎలాంటి షరతులు లేకుండా 100 శాతం అన్ఫిట్ చేస్తామని హామీలు ఇచ్చిందని కార్మికులు గుర్తు చేస్తున్నారు. అయితే దాదాపు రెండేళ్ల కాలయాపన తర్వాత నిర్వహించిన మెడికల్ బోర్డుల్లో ఆశించిన స్థాయిలో అన్ఫిట్ చేయలేదని వారు ఆరోపిస్తున్నారు. తొలి బోర్డులో సుమారు 20 శాతం, రెండో బోర్డులో సుమారు 10 శాతం మాత్రమే అన్ఫిట్ చేశారని చెబుతున్నారు.

**నెలకు రెండు బోర్డులు నిర్వహించాలి**

వారసత్వ ఉద్యోగాలపై ఆధారపడిన వేలాది కార్మిక కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. అనారోగ్యాలు, ప్రమాదాల్లో గాయాలు, శారీరక వైకల్యాలతో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. నెలకు కనీసం రెండు బోర్డులు నిర్వహించి అర్హులైన ప్రతి కార్మికుడికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

**"మా పిల్లల ఉద్యోగమే మా కుటుంబాలకు భరోసా"**

'మా ఆరోగ్యాన్ని, మా కష్టాలను పణంగా పెట్టి సింగరేణి ద్వారా రాష్ట్రానికి ఆదాయం అందిస్తున్నాం. మాకు వచ్చే వారసత్వ ఉద్యోగమే మా కుటుంబాలకు భవిష్యత్ భరోసా. అది కూడా దక్కకపోతే మా కుటుంబాలు రోడ్డున పడతాయి" అంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా గేట్ మీటింగ్‌లు నిర్వహించడం ఏమిటని ప్రశ్నిస్తూ.. ముందుగా సమస్యను పరిష్కరించి తర్వాతే కార్మికుల వద్దకు రావాలని డిమాండ్ చేస్తున్నారు.
ఇప్పటికే గేట్ మీటింగ్‌లను అడ్డుకుంటామని హెచ్చరించినప్పటికీ నాయకులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**"తదుపరి బోర్డులోనైనా చిత్తశుద్ధి చూపండి"**

తదుపరి మెడికల్ బోర్డులోనైనా అర్హులైన కార్మికులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

హామీలను అమలు చేసి కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపాలని, లేనిపక్షంలో కార్మికుల అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. దేశానికి, రాష్ట్రానికి వెలుగులు అందించే సింగరేణి కార్మికుల ఇళ్లలోనే చీకట్లు అలుముకుంటే..
వారి సమస్యలను ఎవరు పట్టించుకుంటారన్న ప్రశ్న ఇప్పుడు కోల్‌బెల్ట్‌లో చర్చనీయాంశంగా మారింది.

# సేవ్ ఎస్‌బీటీఈటీ ఉద్యమానికి విద్యార్థుల మద్దతు




**గద్వాల్ ,జోర్దార్ ప్రతినిధి:** తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయడంతో పాటు ఎస్‌బీటీఈటీ వ్యవస్థను పరిరక్షించాలనే డిమాండ్‌తో చేపడుతున్న "సేవ్ ఎస్‌బీటీఈటీ" ఉద్యమానికి వడ్డేపల్లి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మద్దతు ప్రకటించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరారు. ఎస్‌బీటీఈటీని బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రత్యేకతను కాపాడాలని, ఈసెట్ ద్వారా బీటెక్‌లో లేటరల్ ఎంట్రీ అవకాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.
విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఏబీవీపీతో పాటు విద్యార్థి సంఘాలు కోరాయి.

# హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యానికి విజయం



- దానం నాగేందర్ ఫైటర్ కాదు.. చీటర్
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

**హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హతపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యం సాధించిన విజయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ తరఫున హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు.
ఇది బీఆర్ఎస్ పార్టీ విజయం..కేసీఆర్ నాయకత్వం,బీఆర్ఎస్ పోరాటానికి దక్కిన విజయమని పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. దానం నాగేందర్ అనర్హత కోసం గత రెండున్నరేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటానికి ఈ తీర్పుతో ఫలితం దక్కిందన్నారు.
ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. దానం నాగేందర్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేల అంశంలోనూ న్యాయపరమైన పరిణామాలు ఉంటాయని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.
మిగతా ఎనిమిది నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని,ఏ పార్టీకి చెందినవారమో చెప్పుకోలేని పరిస్థితి ఫిరాయింపు ఎమ్మెల్యేలదని అన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నిక వస్తే బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని,
కడియం శ్రీహరి వ్యవహారంపైనా పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. దానం నాగేందర్‌కు పట్టిన గతే పార్టీ మారిన మిగతా ఎనిమిది మందికి కూడా పడుతుంది అని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మొత్తంగా, హైకోర్టు తీర్పు పార్టీ ఫిరాయింపులపై జరుగుతున్న రాజకీయ, న్యాయ పోరాటంలో కీలక పరిణామమని ఆయన పేర్కొన్నారు.

# గద్వాల గడ్డపై బీసీ సింహగర్జన

- 42 శాతం రిజర్వేషన్ల సాధనకు ఉద్యమాన్ని విస్తృతం చేస్తాం

**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో గద్వాల జిల్లా కేంద్రంలో బీసీ సింహగర్జన కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హన్మంతు రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీసీల హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ మార్గాల్లో ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని నాయకులు తెలిపారు. అనంతరం పాత బస్టాండ్ నుంచి ర్యాలీగా బయలుదేరి క్రిష్ణవేణి చౌరస్తాలోని జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కు ఓబీసీ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.
కార్యక్రమంలో ఏఐసీసీ ఓబీసీ రుద్ర సంతోష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, రాజేందర్ ప్రసాద్ యాదవ్, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, కొండేటి మల్లయ్య, ధనలక్ష్మి, బండారి భాస్కర్, టి.సి. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి, నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థినికి వైద్యుడి చేయూత



- ఎంబీబీఎస్ విద్యార్థిని కె. అఖిరాకు రూ.5 వేల ఆర్థిక సహాయం

**వరంగల్ జోర్దార్ ప్రతినిధి:** పేద కుటుంబానికి చెందిన విద్యార్థిని కె. అఖిరా నీట్‌లో మంచి ర్యాంకు సాధించి ఎంబీబీఎస్‌లో సీటు పొందినప్పటికీ, ఆర్థిక ఇబ్బందులు ఆమె వైద్య విద్యకు అడ్డంకిగా మారుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్, వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ సర్జన్ డా. వి. నరేష్ కుమార్ స్పందించారు. తన వంతు సహాయంగా అఖిరా కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా డా. నరేష్ కుమార్ మాట్లాడుతూ.. అఖిరా తన వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి భవిష్యత్తులో ఎంతోమంది పేదలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఆర్థిక పరిస్థితులు ప్రతిభావంతులైన విద్యార్థుల వైద్య విద్యకు అడ్డంకిగా మారకూడదని, ఇలాంటి విద్యార్థులకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు అండగా నిలవాలని పేర్కొన్నారు.

ప్రతిభ ఉండి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు సహాయం చేయడం ద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని ఆయన అన్నారు.

# కొడంగల్ పాంచజన్య సంకల్ప సభకు ముమ్మర ఏర్పాట్లు



**కొడంగల్ జోర్దార్ ప్రతినిధి:**కొడంగల్‌లో సెప్టెంబర్ 20న తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సభ పర్యవేక్షకులు డాక్టర్ రఘు ఆదేశాలతో నాయకులు ఏర్పాట్లను సమీక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనసమీకరణ చేపట్టడంతో పాటు కార్యకర్తలు, ప్రజల తరలింపునకు బస్సులు, ఇతర వాహనాల ఏర్పాట్లపై చర్చించారు. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.

# ఆరు మండలాలు వద్దు మూడు మండలాలే ముద్దు!

- డీఎల్‌పీఓపై వివక్ష, విధుల నిర్వహణలో నిర్లక్ష్యమంటూ ఆరోపణలు
- టూర్ డైరీలపై కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజల డిమాండ్

**పెద్దపల్లి నిఘా బృందం ప్రతినిధి:** పెద్దపల్లి జిల్లాలో ఓ డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీఓ) వ్యవహారశైలిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని తొమ్మిది మండలాల బాధ్యతలు ఉన్నప్పటికీ, కేవలం మూడు మండలాలకే ప్రాధాన్యం ఇస్తూ మిగతా ఆరు మండలాలను పట్టించుకోవడం లేదని ప్రజాప్రతినిధులు, కిందిస్థాయి సిబ్బంది ఆరోపిస్తున్నారు. ప్రతి నెల అన్ని మండలాల్లో పర్యటించి పంచాయతీల పనితీరును పరిశీలించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల సమస్యలను తెలుసుకోవాల్సిన అధికారి, క్షేత్రస్థాయిలో పర్యటనలు సక్రమంగా నిర్వహించడం లేదనే విమర్శలు ఉన్నాయి. మూడు మండలాల్లో మాత్రం తరచూ తనిఖీలు చేస్తూ సిబ్బందిపై ఒత్తిడి తీసుకువస్తున్నారని, మిగతా మండలాల్లో మాత్రం తనిఖీలు, పర్యవేక్షణ అంతగా లేకపోవడం వివక్షకు నిదర్శనమని పలువురు అంటున్నారు. ఇదిలా ఉండగా టూర్ డైరీల నిర్వహణపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పర్యటించకుండానే పర్యటించినట్లు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కిందిస్థాయి ఉద్యోగులపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తూ బదిలీలు, డిప్యూటేషన్ ఉత్తర్వుల విషయంలోనూ నిబంధనలను పాటించడం లేదని కొందరు కార్యదర్శులు ఆరోపిస్తున్నారు.

సుమారు ఏడాది క్రితం సిద్ధిపేట జిల్లా నుంచి పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ఈ అధికారికి సంబంధించిన టూర్ డైరీలు, మండలాల వారీగా పర్యటనల వివరాలు, తనిఖీ రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

తొమ్మిది మం డలాల బాధ్యతలు ఉన్న అధికారి మూడు మం డలాలకే పరిమితమవుతున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తేవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# నా తెలంగాణ




ఎందరో అమర వీరుల త్యాగ ఫలం,
చేదించి సాధించి తెచ్చుకున్న
బంగారు రాష్ట్రం,
కాళేశ్వరం జల నిధితో
నీటి కట కట కు అడ్డుకట్ట వేసి,
విధ్యుత్ సమస్యలను ఏకంగా తీర్చేసి,

రైతు గోసకు అడ్డుకట్టగా రైతుబంధువై,
పేదవాడి సొంతింటి కల నెరవేర్చి,
వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్తో
బాసట ఆయే,

కళ్యాణ లక్ష్మి,అమ్మ ఒడితో
రహదారులకు మోక్షమాయే,
ప్రజా సంక్షేమ పథకం..
స్వపరిపాలనతో అన్నింటా అభివృద్ధితో
అగ్రగామి కావాలనే లక్ష్యం..!

ఇక నిధులు తెచ్చి,
నియామకాలు పెంచి,
మూడు కోట్ల ప్రజల ఆశ ఆకాంక్షలతో..

వెలగాలి మన తెలంగాణ
బంగారు తెలంగాణమై..!
నిలవాలి దేశంలోని రాష్ట్రాల కెల్లా
అగ్రగామిగై.!!



ఎన్. రాజేష్-కవి,జర్నలిస్ట్,
హైదరాబాద్-9849335757.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా హుజురాబాద్‌లో నిర్వహించనున్న గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా చేపట్టేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావుతో కలిసి నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు.

క్రేన్లు, బారికేడింగ్, పారిశుధ్యం, విద్యుద్దీపాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

భక్తులు, మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కార్యక్రమంలో ఏసీపీ వి. మాధవి, సీఐలు టి. కరుణాకర్, వి. శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పైనాపిల్ ఫ్రై



**కావలసిన పదార్థాలు**

పైనాపిల్ ముక్కలు: ఆరు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, కారం:అ అర టీస్పూన్, జీలకర్ర పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత.

**తయారీ విధానం**

పైనాపిల్ ముక్కలపై కారం, ఉప్పు, జీలకర్ర పొడి చల్లి రెండు వైపులా పట్టేలా బాగా కలుపుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి, నూనె వేడయ్యాక ఒక్కొక్క పైనాపిల్ ముక్కను పేర్చి రెండు వైపులా దోరగా కాల్చుకుంటే తియ్యగా కారంగా నోరూరించే పైనాపిల్ ఫ్రై రెడీ

# పద్మనగర్‌లో సామూహిక కుంకుమ పూజ



- భక్తిశ్రద్ధలతో గణేశ నవరాత్రి ఉత్సవాలు

**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ పట్టణంలోని పద్మనగర్‌లో గణేశ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ మహిళలు సామూహికంగా కుంకుమ పూజ నిర్వహించారు.

అనంతరం గుండెటి మీనాక్షి, కనుకుంట్ల నరసింహులు సంయుక్తంగా అన్నప్రసాద వితరణ చేపట్టి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ రొంటాల సువాసిని మనోజ్‌రావు, బీజేపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, 28వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి రమేష్, 5వ వార్డు కౌన్సిలర్ సొల్లు సునీతాబాబు, కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమక్షంలోనే భూముల రీ సర్వే



- అధికారులకు కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదేశం

**చిగురుమామిడి,జోర్దార్ ప్రతినిధి:**భూముల రీ సర్వేను రైతులకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలోనే నిర్వ హించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను ఆమె పరిశీలించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎలాంటి అనుమానాలు, అపోహలు కలగకుండా ప్రతి అంశాన్ని వివరించాలని సూచించారు. రైతుల భూ సమస్యలకు రీ సర్వే ద్వారా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. గ్రామంలో రెండు బృందాలు రీ సర్వే నిర్వహిస్తుండగా, ఇప్పటివరకు 605 ఎకరాల భూమిని సర్వే చేసినట్లు తహసీల్దార్ కోదండ కనకయ్య కలెక్టర్‌కు వివరించారు.

# రెసిడెన్షియల్ విద్యా విధానం భేష్

- టర్కీ ప్రతినిధులు

**కాజీపేట జోర్దార్ ప్రతినిధి:**తెలంగాణలో అమలవుతున్న రెసిడెన్షియల్ విద్యా విధానం,ముఖ్యంగా కస్తూర్బా పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు అభినందనీయమని టర్కీ దేశప్రతినిధులుప్రశంసించారు. భారతదేశ విద్యా విధానంపై అధ్యయనంలో భాగంగా తెలంగాణలో పర్యటిస్తున్న టర్కీ ప్రతినిధులు మసూద్, నూరుల్లాఖాన్ శుక్రవారం ముప్పారం కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రెసిడెన్షియల్ విద్యా విధానాన్ని అధ్యయనం చేస్తున్నామని, కస్తూర్బా పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను గమనించామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా విద్య మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానాన్ని టర్కీలో అమలు చేసే అంశంపై సుమారు మూడు నెలల పాటు అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఈఓ ఎల్. గిరిరాజ్ గౌడ్, జీకో ఎస్. సునీత, గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఈవెంట్స్ టీచర్‌ను సస్పెండ్ చేయాలి

**జగిత్యాల జోర్దార్ ప్రతినిధి :**లక్ష రూపాయల వేతనం తీసుకుంటూ ప్రైవేట్ ఈవెంట్స్ చేస్తూ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న దామెర మండలం పులకుర్తి స్కూల్ టీచర్ ను సస్పెండ్ చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జద్సన్ అన్నారు జగిత్యాల లో వారు మాట్లాడుతూ ఆ టీచర్ మీద జోర్దార్ కథనాల మీద విచారణ చేయాలని అన్నారు ఉపాధ్యాయ వృత్తికి మచ్చ తెస్తున్న ఆ టీచర్ ను తొలగించాలని అన్నారు

# బెంగాలీ ప్రజల సమస్యల పై అసెంబ్లీ లో గళం విప్పిన ఏమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**(జోర్దార్ అసెంబ్లీ బ్యూరో చీఫ్)**తెలంగాణ శాసనసభలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు బెంగాలీ ప్రజల కష్టాలను వెలుగులోకి తెచ్చారు. కాగజ్‌నగర్, చింతలమానేపల్లి మండలాల్లోని 15 గ్రామాల్లో స్థిరపడిన బెంగాలీలకు 1996 నుంచి ఎస్సీ సర్టిఫికెట్లు నిలిచిపోవడాన్ని ఆయన ప్రస్తావించారు. 16 పాఠశాలల్లో 752 మంది విద్యార్థులకు మాతృభాషలో విద్య, ఖాళీగా ఉన్న 25 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ మరియు టెట్‌లో సడలింపు కోరుతూ తక్షణమే స్పందించాలని కోరారు.

**శాసనసభలో ఎమ్మెల్యే హరీష్ బాబు కీలక డిమాండ్లు**

**ఎస్సీ ధృవీకరణ పత్రాలు:** దశాబ్దాలుగా ఎస్సీ సర్టిఫికెట్లు అందక బెంగాలీ సమాజం సంక్షేమ పథకాలు, ఉద్యోగ అవకాశాలు కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉపాధ్యాయుల కొరత:** బెంగాలీ మీడియం పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి తక్షణమే ఖాళీగా ఉన్న 25 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

**టెట్ మరియు డీఎస్సీ సడలింపులు:** బెంగాలీ మీడియం విద్యార్థులకు టెట్ అర్హత మార్కుల్లో మినహాయింపు ఇవ్వాలని, శాశ్వత నియామకాలు జరిగే వరకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

# బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ రిమాండ్‌ను తిరస్కరించిన కోర్టు..!



బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ రిమాండ్‌ను నాంపపల్లి కోర్టు తిరస్కరించింది. సుప్రీమ్ కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం రిమాండ్‌ను రిజెక్ట్ చేస్తున్నట్లు కోర్టు తెలిపింది. బార్ కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది గన్నమనేని కిరణ్ కుమార్ మన్నె క్రిశాంక్ తరపున బలమైన వాదన వినిపించారు. కాగా, బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేషన్ చైర్మన్, ఆ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌పై మరో కేసు నమోదైంది. సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకే క్రిశాంక్ నివాసం వద్ద పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్రిశాంక్ ఇంటి తలుపులు బలవంతంగా తెరిచి లోపలికి ప్రవేశించేందుకు పోలీసులు ప్రయత్నించారు. పోలీసుల రాకతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ లీగల్ సెల్ బృందం క్రిశాంక్ నివాసానికి చేరుకుంది. పార్టీ కార్యకర్తలు సైతం పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుంటుండటంతో పరిస్థితి రాజకీయంగా వేడెక్కింది. బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ హోదాలో క్రియాశీలంగా వ్యవహరిస్తున్న క్రిశాంక్‌పై సోషల్ మీడియా పోస్టుల విషయంలో గతంలోనూ కేసులు నమోదయ్యాయి. తాజాగా మరో కేసు నమోదు చేయడం ద్వారా ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేసేందుకు ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ఉపయోగిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. సోషల్ మీడియా పోస్టులపై కేసులు నమోదు చేస్తూ పార్టీ నేతలను పదేపదే పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారని విమర్శిస్తోంది

# విధ్యా భోధనకు దూరంగా ఉన్న టీచర్ మీద చర్య తీసుకోవాలి

**నిజామాబాద్ జోర్దార్ ప్రతినిధి:**హన్మకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఒక టీచర్ మిమిక్రీ మిగతా షోస్ చేస్తూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాడని జోర్దార్ పత్రికలో వచ్చిన కథనాల ఆధారంగా వారిని సర్వీసు నుండి తొలగించాలని నిజామాబాద్ జిల్లా విద్యా రక్షణ వేదిక కన్వీనర్ సైదులు డిమాండ్ చేశారు అన్ని ఆధారాలతో స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం లో ఫిర్యాదు చేస్తామని అన్నారు

# పరకాల క్రాస్‌రోడ్డులో పుస్తెలతాడు చోరీ

- హెల్మెట్ ధరించి బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తుల పరారీ



**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్‌రోడ్డు వద్ద ఓ గృహిణి మెడలోని పుస్తెలతాడును గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు తెంపుకుని పరారయ్యారు. గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పరకాల క్రాస్‌రోడ్డు వద్ద హోటల్ నిర్వహిస్తున్న గోస్కుల సత్తమ్మ వద్దకు హెల్మెట్ ధరించిన ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చారు. అదును చూసి ఆమె మెడలోని పుస్తెలతాడును తెంపుకుని బైక్‌పై హనుమకొండ వైపు వేగంగా వెళ్లిపోయారు. దీంతో బాధితురాలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకునేలోపే దుండగులు పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల ఆచూకీ కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఈవెంట్స్ చేస్తున్న టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

- జోర్దార్ కథనాలపై మానవ హక్కుల వేదిక, విద్యా రక్షణ వేదిక స్పందన

**జగిత్యాల/నిజామాబాద్ జోర్దార్ ప్రతినిధులు:** హన్మకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిపై వచ్చిన కథనాలపై మానవ హక్కుల వేదిక, విద్యా రక్షణ వేదిక ప్రతినిధులు స్పందించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ప్రైవేట్ ఈవెంట్స్, మిమిక్రీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జగిత్యాలలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జద్సన్ మాట్లాడుతూ.. జోర్దార్‌లో ప్రచురితమైన కథనాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి గౌరవానికి భంగం కలిగేలా వ్యవహరి స్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యా యుడిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. నిజామాబాద్ జిల్లా విద్యా రక్షణ వేదిక కన్వీనర్ సైదులు మాట్లాడుతూ.. విద్యాబోధనకు దూరంగా ఉంటూ ఇతర కార్యక్రమాల్లో పాల్గొం టున్నారన్న ఆరోపణలపై పూర్తి ఆధారాలతో పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. విద్యార్థుల విద్యకు ఇబ్బంది కలగకుండా అధికారులు వాస్తవాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం




## ఉమ్మడి పౌరస్మృతిపై బిజెపి ఉబలాటం

యూనిఫారం సివిల్ కోడ్ (యుసిసి) అంటే ఉమ్మడి పౌరస్మృతి. దీని ముఖ్య ఉద్దేశం 'అందరికీ ఒకే పౌరచట్టం'. ఇది రాజ్యాంగ నిర్మాతలు భవిష్యత్ తరాల ముందు ఉంచిన ఒక ఆదర్శ లక్ష్యం. దేశం లోని వివిధ వర్గాల ప్రజల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు, ఆచారాలు, సంప్రదాయాలను సమన్వయం చేసి వారందరూ స్వచ్ఛందంగా ఒకే విధమైన చట్టాన్ని అంగీకరించేలా చేయడం చాలా పెద్ద ప్రయత్నమే కాకుండా కష్ట సాధ్యమని ఆనాటి రాజ్యాంగ నిర్మాతలకు ముందే తెలుసు. ఈ విషయంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ఎంతవరకు సుసాధ్యం చేయగలుగుతుందో గమనించాల్సిందే. యుసిసిని కేవలం యాంత్రికంగా అమలు చేయడం కాకుండా, రాజ్యాంగ రక్షణలో ప్రతివ్యక్తికి న్యాయం జరిగేలా, సమాజం లోని ప్రతి వర్గాన్ని ఉత్తమమైన పౌర చట్టాల స్థాయికి తీసుకెళ్ల గలగాలి.మైనారిటీలను ఇతరులుగా లేదా పరాయి వారిగా భావించే పరిస్థితి రాకుండా అందరికీ వర్తించే ఉమ్మడి పౌర చట్టాన్ని అమలు లోకి తీసుకు రావాలి. దేశవ్యాప్తంగా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఎన్‌డిఏ ప్రభుత్వానికి ఆసక్తిగా ఉంటే వివిధ వర్గాల ప్రజలు, మత పెద్దలు, పౌర సమాజ ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులతో విస్తృతంగా చర్చలు జరపాలి. తన లక్ష్యాలు, ఉద్దేశాల విషయంలో పారదర్శకంగా ఉండాలి. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయానికి వచ్చేలా చేయగలిగితే బిజెపి దేశానికి ఒక మంచి సేవ చేసినట్టు అవుతుంది. అలా కాకుండా రాజకీయ కోణంలో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలన్న తాపత్రయంతో ఎన్నికల ప్రచార నినాదంగా యుసిసిని వాడుకోరాదు.కానీ ఇప్పటివరకు ఎన్‌డిఏ ప్రభుత్వ చర్యలు గమనిస్తుంటే 2029 పార్లమెంట్ ఎన్నికలకు యుసిసి ప్రధాన ప్రచార అస్త్రంగా వినియోగించుకోనున్నట్టు బయటపడుతోంది. అయితే జాతీయ స్థాయిలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. పార్లమెంట్‌లో ఎన్‌డిఏకు ఉన్న సంఖ్యాబలం దృష్ట్యా ఆ రాజ్యాంగ సవరణ చేపట్టడం సాధ్యం కాదు. అందుకనే తమ ప్రభుత్వ పాలనలో ఉన్న 21 రాష్ట్రాల్లోనే విడతల వారీగా ఈ కోడ్‌ను అమలు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం.ఇప్పుడు దేశ వ్యాప్త చర్చకు తెరతీసినట్టయింది.యూనిఫారం సివిల్ కోడ్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నది బిజెపి దీర్ఘకాలిక లక్ష్యాల్లో ఒకటి. బిజెపి ఆవిర్భవించిన నాటి నుంచి యుసిసి అమలు విషయంలో తన విధానాన్ని స్పష్టంగా ప్రకటిస్తూ వచ్చింది. అయితే ఈ కోడ్ ఎలా ఉండాలి? దీని పూర్తి వివరాలు ఏమిటి? తదితర విషయాలను ఇప్పటివరకు బిజెపి వెల్లడించకపోవడం గమనించాల్సిన విషయం. తన కనుసన్నల్లో నడుస్తున్న 21 రాష్ట్రాల్లో యుసిసిని అమలు చేయడానికి బిజెపి సిద్ధమవుతున్నా దీని మిత్రపక్షాల నుంచి వ్యతిరేకత కనిపిస్తోంది. బీహార్ లోని నితీశ్ కుమార్ సారథ్యం లోని జనతాదళ్ (యునైటెడ్), యుసిసి భావనకు మద్దతు ఇచ్చినప్పటికీ, అమలుకు మాత్రం అంగీకరించడం లేదు. మరో మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం ప్రభుత్వం కూడా యుసిసి ఆలోచనకు కట్టుబడి ఉన్నామని చెబుతూ దీనిపై మరింత చర్చ జరగాలని కోరుతోంది.ఈ రెండు మిత్రపక్షాల మద్దతు వల్లనే కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం మనుగడ సాగిస్తోంది. అందువల్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన సూచనకు ఇవి ఎలాంటి షరతులు లేకుండా వెంటనే మద్దతు ఇస్తాయని అనుకోవడం అంత సులభం కాదు. యుసిసి ప్రధాన లక్ష్యం 'సమానత్వం'. ఇది భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కు. అయితే రాజ్యాంగం లోని ఆర్టికల్ 44 న్యాయస్థానంతో నేరుగా అమలు చేయలేని 'ఆదేశిక సూత్రాల్లో' భాగంగా ఉంది. దేశం లోని విభిన్న మతాలు, సమాజాల కోసం చారిత్రకంగా ఏర్పడిన వివిధ వ్యక్తిగత చట్టాలు ఉన్నందున యుసిసి అమలు అనేక అంశాలతో ముడిపడి ఉంది. ఉత్తరాఖండ్ 2024లో యుసిసి చట్టాన్ని అమలులోకి తెచ్చింది. అది వివాహం, విడాకులు, వారసత్వం వంటి అంశాలను నియంత్రిస్తుంది. ఇక్కడ షెడ్యూల్డ్ తెగలకు రాజ్యాంగ పరంగా కొంత మినహాయింపు కల్పించారు. గుజరాత్, మధ్యప్రదేశ్, అసోం రాష్ట్రాలు కూడా ఇలాంటి చట్టాలను ఆమోదించాయి.రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ఇలాంటి కోడ్‌లను రూపొందించే ప్రక్రియను ప్రారంభించాయి.వలస పాలన కాలం నుంచే యుసిసి తరహా పౌర చట్టాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం గోవా మాత్రమే. రాజ్యాంగం లోని ఆర్టికల్ 25 ప్రతి వ్యక్తికి తన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించే, ప్రచారం చేసే హక్కును కల్పిస్తుండగా యుసిసి దానికి విరుద్ధంగా ఉండవచ్చన్న అనుమానాలు బలంగా ఉన్నాయి. అలాగే దీన్ని అడ్డం పెట్టుకుని బిజెపి విభజన రాజకీయాలను పెంచుతుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. యుసిసి వల్ల కొన్ని ప్రాథమిక హక్కులు కోల్పోతామన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. 2022 23లో 22వ లా కమిషన్ యుసిసి అమలుపై ప్రజల, మత సంస్థల అభిప్రాయాలను కోరింది. ఆ కమిషన్ 2024లో ముగిసినా, తుది నివేదిక ఇవ్వలేకపోయింది. దేశంలో మతాలు, తెగలు, ప్రాంతాల మధ్య ఆచారాలు చాలా భిన్నంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో వ్యక్తిగత /మత స్వేచ్ఛను, సంప్రదాయ హక్కులను ఎలా కాపాడగలుగుతారన్న అంశం ప్రస్తుతం ముఖ్యమైన చర్చగా సాగుతోంది. ప్రస్తుతం దీనిపై బయటపడుతున్న ఆందోళన గమనిస్తుంటే యుసిసి అనే ప్రాథమిక సూత్రం గురించి కంటే దాన్ని అమలు చేయాలనుకునే ఉద్దేశం పైనే ఎక్కువగా ఉంది.

## జ్ఞానం ఓన్లీ ఫర్ సేల్...

ఇటీవల కాలంలో కృత్రిమ మేధస్సు (ఎఐ) అభివృద్ధి చేస్తున్న కంపెనీలు లక్షలాది పాత, అరుదైన, అమ్మకానికి రాని పుస్తకాలను సేకరిస్తున్నాయి. కొన్ని ఎఐ కంపెనీలు, ముఖ్యంగా యాంత్రోపిక్ (ూత్ప్రతీశీజూఱష) అనే కంపెనీ 'ప్రాజెక్ట్ పనామా' పేరుతో మిలియన్ల కొద్దీ పుస్తకాలను కొని, వాటి వెన్ను విరిచి, కత్తిరించి, పేజీలను హై-స్పీడ్ స్కానర్లలో పెట్టి , డిజిటల్‌గా మార్చి, అసలు పుస్తకాలను చివరికి చెత్తలోకి విసిరేసినట్లు వార్తలు వస్తున్నాయి. అవి అనేక పాత పుస్తకాలను, రీసెర్చ్ గ్రంథాలను కొనుగోలు చేయడం, 'లెస్ కామన్, హై -క్వాలిటీ, అవుట్- ఆఫ్ -ప్రింట్' పుస్తకాలపై దృష్టి సారించడం వంటి పనులు చేస్తున్నాయి. వాటి లక్ష్యం 'ప్రపంచంలోని అన్ని పుస్తకాలను డిస్ట్రక్టివ్‌గా స్కాన్ చేయడం' అని వారి అంతరంగిక డాక్యుమెంట్ల ద్వారా తెలుస్తూ వుంది. రెడ్ స్పారో ప్రాజెక్ట్, బ్లూప్రింట్ ప్రాజెక్ట్, ఎల్‌ఎల్‌ఎం, గ్రీన్ ప్యారేట్ ప్రాజెక్ట్ వంటి పేర్లతో ఈ అమూల్యమైన పుస్తకాల కొనుగోళ్లు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. ఐఎస్‌బిఎన్‌డిబి వంటి

## ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ లో

# చిత్రవిచిత్రాలు 1

- సింగిల్ సెక్షన్ డబల్ పోస్టుల ధమాకానా?
- 5 క్లాసులు, 14 మంది టీచర్లు.
- డబుల్ సెక్షన్లు సింగిల్ పోస్టులు కొన్నిచోట్ల
- కలెక్టర్ జి జర దేకో.
- జీవో 25 నిబంధనకు తూట్లు.
- వరంగల్ ఎంఈఓ రూటే సపరేటు.

వరంగల్ జోర్దార్ నిఘా విభాగం

ఇటీవల కాలంలో వరంగల్ జిల్లాలో ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియ కోసం నెలల తరబడి కుస్తీ పట్టిన విద్యాశాఖ లోని ఎంఈఓ లు తీరా కలెక్టర్ గారి అప్రూవల్ తో బయటికి వచ్చిన లిస్టులను చూడగానే ఉపాధ్యాయ సంఘం నాయకులు, పాఠశాల హెచ్ ఎంలు,ఇబ్బందులపడుతున్నఉపాధ్యా యులు మండిపడుతున్నారు. అధికారులు పైరవీకారులకు పెద్దపీట వేశారా లేదా ఏమైనా చేతివాటం ప్రదర్శించారా అని బహిరంగ నాన్నే పాఠశాలలో చర్చించుకుంటున్నారు.జిల్లాలో ఎక్కువగా ఇష్ట రాజ్యాంగ నిబంధనకు నీళ్లు వదిలి లిస్టులు తయారు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మండలాలలో వరంగల్, ఖిలా వరంగల్, చెన్నారావుపేట్, నెక్కొండ తదితర ఎం ఈ ల గురించి విద్యా శాఖల జోరుగా చర్చ కొనసాగుతుంది. ఉదాహరణకు వరంగల్ నగరంలోని వరంగల్ మండలంలో ఎంఈఓ గారి ఆధ్వర్యంలో జరిగిన దేశాయి పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సింగిల్ సెక్షన్ లతో కేవలం ఐదు తరగతులు మాత్రమే ఉండగా ఆల్రెడీ ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులతో పాటు మరికొందరిని అవసరానికి మించి నియమించడంతో ఐదు తరగతులకు 13 మంది స్కూల్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య ప్రకారం చూసిన అవసరానికి మించే ఉన్నారు. పాఠశాలలో ప్రతిరోజు 8 పీరియడ్స్ నడవవలసి ఉంటే ఇక్కడ పని చేసే ఉపాధ్యాయులకు ఎవరికి కూడా రెండు లేక మూడు అంతకంటే ఎక్కువ వర్క్ లోడ్ ఉండదు. మిగతా అన్ని లీజర్ పిరియడ్లే. దీనికి తోడు మరో ఆరు టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు కూడా ఉన్నాయి. విచిత్రమ్ ఏమిటంటే మాకు పని భారం ఎక్కువ అవుతుంది ఇంకా రెండు పోస్టులు కావాలంటూ ఎంఈఓ పై ఒత్తిడి తెస్తున్న ఎఫ్ఎసి హెడ్మాస్టర్. విద్యాశాఖలోని ఓ అధికారి బంధువు ఈ పాఠశాలలో పనిచేయడానికి పట్టుబట్టి చక్రం తిప్పాడంటూ ప్రచారం జరుగుతున్నది. కొసమెరుపు ఏమనగా పని తక్కువగా ఉన్నచోట పంచాయతీలు ఎక్కువ అన్న చందంగా ఈ పాఠశాలలో ఓ మహిళా టీచర్ను వేధింపులకు గురి చేస్తే, ఆమె వేధింపులు తట్టుకోలేక జిల్లా విద్యాశాఖ అధికారికి గతంలో ఫిర్యాదు చేసినట్లు కార్యాలయం నుండి సమాచారం, కానీ నేటి వరకు అతిగతీ తేలక అటకెక్కిన విచారణ.

నగర నడిబొడ్డున ఎం ఈ ఓ కార్యాలయం ప్రక్కన గల మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరో విచిత్రం. ఈ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ విద్యార్థులు అంతా కలిసి 300 వరకు సంఖ్య ఉంటుంది.ఐదు తరగతులు కలిపి పది సెక్షన్లు ఉన్నప్పటికీ ఉన్న పోస్టుల నుండి ఐదు పోస్టులను ఇంగ్లీష్, హిందీ, ఫిజిక్స్, బయో సైన్స్, సోషల్ ఉపాధ్యాయుల ను ఇక్కడి నుంచి వేరే పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్మెంట్ లో పంపించడంతో గగ్గోలు పెడుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, సెక్షన్ల పని భారం ఎక్కువైన ఉపాధ్యాయులు, ఎటు పాలు పోక అధికారుల చుట్టూ తిరుగుతున్న ఎఫ్ ఎ సి హెడ్మాస్టర్. ఇక్కడ ఇంగ్లీష్ బోధనకు పూర్తిగా కొంటుపడింది. ఇంకా గొప్ప విషయం ఏమిటంటే ఇక్కడ పని చేసే సోషల్ టీచర్ ని ఇక్కడి కంటే తక్కువ విద్యార్థుల సంఖ్య గల గిర్మాజీపేట పాఠశాలకు వర్క్ అడ్జస్ట్మెంట్ లో కేటాయించడం. అంతేకాక ఇక్కడి ఫిజిక్స్ టీచర్ ను అవసరం లేకున్నా పని భారం లేని దేశాయిపేట ఉన్నత పాఠశాలకు వర్క్ అడ్జస్ట్మెంట్లో కేటాయించడం.ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పొరపాట్లను సరిదిద్దితే బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభిప్రాయ పడుతున్నారు. త్వరలో మరికొన్ని విద్యాశాఖ విచిత్రాలు.




## ఐక్యవేదికల నిర్మాణమే మోడీ విధానం



నరేంద్ర మోడీ విలక్షణమైన దౌత్యశైలిని అభివృద్ధి చేశారు. అది వ్యక్తిగతమైనది. శక్తిమంతమైనది. ఆచరణాత్మకమైనది. విభిన్న అభిప్రాయాల మధ్య సులభంగా ఇమిడిపోయేది. ఆయన పుతిన్‌ను ఆలింగనం చేసుకుంటారు. జీ జిన్‌పింగ్‌తో చర్చలు చేపడతారు. వాషింగ్టన్‌తో వ్యాపారం చేస్తారు. యూరోప్‌ను ఆకర్షిస్తారు. గల్ఫ్‌తో సంబంధాలను బలోపేతం చేస్తారు. గ్లోబల్ సౌత్‌కు బలమైన గొంతుకగా తనను తాను నిలబెట్టుకుంటారు. దేశాల మధ్య సంబంధాలను ఎంతగా విశ్వసిస్తారో.. నాయకుల మధ్య సంబంధాలపట్ల కూడా అంతే నమ్మకాన్ని కలిగి ఉంటారు. పేర్లను గుర్తుంచుకుంటారు. సద్భావనకు ప్రాధాన్యమిస్తారు. ప్రతీకాత్మక విధానాన్ని సమర్థంగా ఉపయోగిస్తారు. అత్యంత జాగ్రత్తగా తయారు చేసిన లేఖ సాధించలేని దానిని ఒక కప్పు టీ తాగుతూ చేసే సంభాషణ సాధించగలదని అర్థం చేసుకున్నారు. వీటిలో చాలా అంశాలను ఇటీవలే న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ఒక్కచోట చేర్చింది. బ్రిక్స్ సభ్యదేశాలకు విభిన్న రాజకీయ వ్యవస్థలు, వ్యూహాత్మక ఆసక్తులు, ప్రపంచ దృక్పథాలు ఉన్నాయి. పశ్చిమాసియా నుంచి చైనా, రష్యా వరకు ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ ప్రతి సభ్యదేశమూ న్యూఢిల్లీ ప్రకటనపై సంతకం చేసింది. మూడు రోజుల్లో 15 ద్వైపాక్షిక సమావేశాలను స్వయంగా మోడీ నిర్వహించారు. విభిన్న ఆసక్తులున్న నాయకులతో భారతదేశ ప్రయోజనాలే కేంద్రంగా ఈ చర్చలు చేపట్టారు. మోడీపై విసిరిన ప్రతి విమర్శ.. ఆయన నిర్మించిన దౌత్యప్రాకారంలో ఇటుకగా మారినట్లు కనిపిస్తోంది.మోడీ వ్యక్తిగత శైలిలో ఆత్మీయత, కఠినత్వాల ఆసక్తికరమైన సమ్మేళనం కనిపిస్తుంది. ఆయన ఆలింగనాలు, కరచాలనాలు, ఫోటోలు అందరినీ ఆకర్షిస్తాయి. అయితే, వాటి వెనుక.. విదేశాంగ విధానంపై ఆయనకున్న సునిశిత దృష్టి దాగి ఉంది. ప్రభుత్వాల మధ్య విభేదాలు తలెత్తినప్పుడు, వారి నాయకులు ఫోన్లో మాట్లాడుకోగలిగితే ఎంతో మేలు జరుగుతుందనే ఓ సాధారణ దౌత్యసూత్రాన్ని మోడీ అర్థం చేసుకున్నారు. కొన్నేళ్లుగా ఆయన ఈ సంబంధాల్లో గణనీయమైన రాజకీయ పెట్టుబడి పెట్టారు.

అమెరికా అధ్యక్షులతో ఆయనకున్న సంబంధాలు, పుతిన్‌తో కొనసాగిస్తున్న సంప్రదింపులు, జీ జిన్‌పింగ్‌తో చర్చలు, యూరోప్, ఆఫ్రికా, గల్ఫ్ దేశాల నాయకులతో చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఒకే వ్యూహంలో భాగంగా ఉన్నాయి. భారత ప్రధానమంత్రి అత్యంత అరుదుగా సందర్శించే దేశాలకు వెళ్లేందుకు ఆయన సుముఖంగా ఉన్నారు. 2025లో మూడు దశాబ్దాల అనంతరం ఘనాలో, 26 ఏళ్ల తర్వాత ట్రినిడాడ్ అండ్ టొబాగోలో ద్వైపాక్షిక పర్యటనలు చేపట్టారు. అగ్రరాజ్యాలు పరిమిత దృష్టి సారించే దేశాలతో సద్భావన ఏర్పాటు చేసుకోవడానికి, సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఈ తరహా పర్యటనలు భారత్‌కు తోడ్పడతాయి. వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి అనే ఆయన విస్తృత సిద్ధాంతానికి ఈ వ్యక్తిగత శైలి చక్కగా సరిపోతుంది. 'నియమాలను స్వీకరించే దేశం'గా కాకుండా 'నియమాలను రూపొందించే దేశం'గా భారత్ మారుతోందని మోడీ చెబుతారు. అంతర్జాతీయంగా రక్షణాత్మక వైఖరితో కాకుండా ఆత్మవిశ్వాసంతో భారత్ వ్యవహరించాలని ఆయన కోరుకుంటున్నారు. అంటే క్వాడ్ ద్వారా అమెరికాతో సన్నిహితంగా పనిచేయడం, రష్యా తో దీర్ఘకాల సంబంధాన్ని కొనసాగించడం, బ్రిక్స్ ద్వారా చైనాతో సంప్రదింపులు జరపడం, యూరోప్, గల్ఫ్‌తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, గ్లోబల్ సౌత్ వేదికల ద్వారా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు మద్దతు ఇవ్వడమని అర్థం. ఏదో ఒక కూటమి వైపే నిలబడకుండా భారత దేశ ప్రయోజనాల ఆధారంగా సమస్యలపై స్పష్టమైన వైఖరిని వ్యక్తం చేయడమే మోడీ విధానం. ఇది అత్యంత ఆచరణాత్మకమైన విధానం. దీనిలో ప్రతి సమస్యనూ దాని ప్రాధాన్యం, భారతదేశ ప్రయోజనాల ఆధారంగా విశ్లేషిస్తారు.

మోడీ సారథ్యంలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి మరింత చురుగ్గా, దృఢంగా మారింది. ఇది ఒక దేశంతో రక్షణ రంగంలో, మరో దేశంలో ఇంధన రంగంలో, ఇంకో దేశంతో సాంకేతిక రంగంలో సహకరించుకుంటూనే ఇతర అంశాల్లో ఆయా దేశాలతో విభేదించే స్వేచ్ఛను ఆయనకు ఇచ్చింది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

## తెలియక చేసే ఈ పొరపాట్లతో సిరిసంపదలు దూరమవుతాయా? శుక్రవారం ఈ పనులు చేస్తే లక్ష్మీ కటాక్షం లభిస్తుందట!

లక్ష్మీ కటాక్షాన్ని కలిగించే శుక్రవారం సిరుల తల్లి ఆరాధన! శాస్త్ర సమ్మతమైన ఆరాధనతో విశేష ధన యోగం! తెలియక చేసే పొరపాట్లతో ఇల్లు విడిచి వెళ్లే లక్ష్మీదేవి! ఇంట్లో నిత్యం పాటించే మంగళకరమైన నియమాలతో ఐశ్వర్య వృద్ధిశుక్రవారం పాటించాల్సిన నియమాలు - చేయకూడని పొరపాట్లు

సనాతన సంప్రదాయం ప్రకారం శుక్రవారం లక్ష్మీదేవిని పూజించడానికి విశిష్టమైనది. శుక్రవారం పూట శ్రీ మహాలక్ష్మీదేవిని ఉపాసన చేస్తే ధన సమృద్ధి కలుగుతుంది. ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవాలి. సంపదలతో తులతూగాలి అనుకునే వారు శుక్రవారం పూట అష్టైశ్వర్యాలు ప్రసాదించే లక్ష్మీదేవిని పూజించడం చేయాలి. అయితే అనుకోకుండా చేసే కొన్ని పొరపాట్ల వలన లక్ష్మీ కటాక్షానికి దూరమై బాధ పడాల్సి వస్తుంది. ఇంట్లో ఎల్లప్పుడూ లక్ష్మీదేవి స్థిర నివాసం ఉండాలంటే ఎలాంటి పొరపాట్లు చేయకూడదు? ఎలాంటి పనులు చేయాలి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.వస్త్రధారణ నియమాలు

శుక్రవారం రోజు ఉన్నంతలో ఉతికి ఆరేసిన శుభ్రమైన వస్త్రాలు ధరించాలి. చినిగిన వస్త్రాలు, ఒకసారి కట్టి విడిచిన దుస్తుల్ని దర్శిస్తే దరిద్రం చుట్టుకుంటుందని ఆధ్యాత్మిక పండితులు హెచ్చరిస్తున్నారు. లక్ష్మీదేవి పరిశుభ్రతకు ప్రీతి చెందుతుంది. అందుకే శుక్రవారం శుభ్రమైన వస్త్రాలనే ధరించాలి. అలాగే శుక్రవారం పూట తెల్లని వస్త్రాలను ధరించడం ఓ నియమం. తెల్లని వస్త్రాలంటే శుక్రునికి, మహాలక్ష్మీకి ప్రీతికరం. తెల్లని దుస్తులు శుక్రవారం ధరిస్తే శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుంది. మరొక ముఖ్యమైన సంగతి ఏమిటంటే ఇంట సుఖసంతోషాలు, సిరి సంపదలు పొందాలంటే, విడిచిన బట్టలు తలుపుకు వేలాడదీయకూడదు. లేమి శబ్దంతో తొలగిపోయే కలిమి

ఇంట్లో ఎప్పుడు ఏ వస్తువు అయిపోయిందని చెప్పరాదు. ఒకవేళ చెప్పాల్సి వస్తే నిండుకుందని చెప్పాలి. ముఖ్యంగా ఇంట పసుపు, ఉప్పు అయిపోయాయనే మాట వినబడ కూడదు. పసుపును కొనాలి, లేదా ఉప్పును తేవాలి అని చెప్పడం చేయవచ్చు. ఉప్పు, పసుపు అయిపోయేంత వరకు ఎదురు చూడకూడదు. అవి అయిపోయే లోపు నింపి ఉంచుకోవాలి.బియ్యం కొలిచే పాత్రను బోర్లిస్తే - ధనం శూన్యం!ధాన్యాన్ని, బియ్యాన్ని లక్ష్మీ



స్వరూపం గా భావించడం మన సంప్రదాయం. అలాగే బియ్యం కొలిచే పాత్ర కూడా లక్ష్మీ స్వరూపమే! ఇంట్లో అన్నం వండేందుకు ముందు బియ్యాన్ని కొలుస్తాం. ఆ కొలిచే పాత్రను ఎప్పటికీ బోర్లించకూడదు. ఈ పాత్రను ఎప్పుడు బోర్లించి ఉంచకూడదు. అలా ఉంచితే ఆ ఇంట ఎప్పుడు ధాన్యానికి కొరత ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.సాత్విక ఆహారంతో సంతృప్తి చెందే శ్రీలక్ష్మిశుక్రవారం రోజు వీలైనంత వరకు సాత్విక ఆహారాన్నే తీసుకోవాలి. ఆహారంలో ఎక్కువగా పాలను వినియోగించాలి. ఈ రోజు ఉల్లి, వెల్లుల్లి, మాంసాహారం నిషిద్ధం.పితృదేవతల ప్రీత్యర్థ!శుక్రవారం రాత్రిపూట కొద్దిపాటి అన్నాన్ని శేషంగా ఓ చిన్నపాటి గిన్నెలో ఉంచి వంటింట్లో ఉంచడం సంప్రదాయం. ఇలా చేస్తే పితరులు, దేవతలు ఆ ఇంట అన్నం ఎల్లప్పుడూ స్థిరంగా ఉండుగాక అంటూ దీవిస్తారని ప్రతీతి.ఇంటికి లక్ష్మీకళతో పెరిగే ఐశ్వర్యం

శుక్రవారం పూట సూర్యోదయానికి ముందే ఇంటిని శుభ్రం చేసి, ఇంటి ముంగిలి రంగవల్లికలతో అలంకరించాలి. శుక్రవారం రోజు తప్పకుండా లక్ష్మీదేవి సమక్షంలో ఆవునేతితో దీపారాధన చేయాలి.నుదుట బొట్టుతో చిరకాలం నిలిచే సౌభాగ్యం

శుక్రవారం నుదుట బొట్టు ధరించే వారికి కలకాలం సౌభాగ్యం నిలిచి ఉంటుంది. అసలు శుక్రవారం మాత్రమే కాదు ఇంటి ఇల్లాలు ఎప్పుడూ నుదుట కుంకుమ బొట్టుతో కళకళలాడుతుంటే ఆ ఇంట శ్రీలక్ష్మి తాండవిస్తుంది. బజార్లో దొరికే స్టిక్కర్లను నుదుటన ధరించకుండా తెల్ల వక్కలతో తయారైన కుంకుమను శుక్రవారం ధరిస్తే మహాలక్ష్మీదేవి అనుగ్రహంతో పాటు శుక్రుని అనుగ్రహం కూడా లభిస్తుందని విశ్వాసం.ఇంట్లోనే స్వచ్ఛమైన కుంకుమ తయారీ!తెల్ల వక్కలను, నేతిలో వేయించి చూర్ణం చేసి ఆ మిశ్రమానికి కస్తూరి పొడి, కుంకుమ పువ్వు పొడిని కలిపి చూర్ణం చేసుకుంటే కుంకుమ సిద్ధమవుతుంది. ఈ కుంకుమను నుదుటన ధరించడం ద్వారా సుగంధ భరితమైన సువాసనతో పాటు శుక్రుని అనుగ్రహం కూడా లభిస్తుంది. తద్వారా తరగని సంపద, ధనవృద్ధి స్థిరంగా ఉంటుంది.కమలాలతో కమలవాసిని అర్చన

శుక్రవారం రోజు 108 కమలములతో, కలువలతో లక్ష్మీదేవికి అర్చన చేసినట్లైతే అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ఇంకా తాజా పుష్పాలు దానం చేసినా, అన్నదానం చేసినా, వస్త్ర దానం చేసినా శుభ ఫలితాలుంటాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.మౌన వ్రతంతో ఇంట్లో సిరిసంపదలు

శుక్రవారం వర్జ్యం ఉన్న సమయంలో

## కులదేవత, ఇష్టదేవత మధ్య తేడాలేంటి?







హిందూ మతంలో ఎంతో ంది దేవుళ్లు, దేవతల ప్రస్తావన ఉంది. అందులో కులదేవత, ఇష్టదేవత అంటే ఎవరు? గ్రామ దేవత, క్షేత్రపాలకుడి మధ్య తేడాలేంటి? కుటుంబాలు, కొన్ని సమూహాలు ఒక దేవుడిని పూజిస్తే, గ్రామం మొత్తం మరో దేవతను, ఇంకా ఆలయాల్లో అనేక దైవాలను పూజిస్తుంటారు. ఈ దైవాలందరూ ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా, సంప్రదాయ పరంగా పూజలు అందుకుంటుంటారు.కులదేవత (లేదా కులదేవి)ఒక వంశం లేదా కులానికి అధిష్టాన దైవం. హిందూ సంస్కృతిలో, ప్రతి కుటుంబంలోనూ కులదేవతకు అత్యంత గౌరవనీయమైన స్థానం ఉంటుంది. 'కులదేవత' అనే పదం 'కులం' (వంశం), 'దేవత' (దైవం) అనే పదాల కలయికతో ఏర్పడింది. ఈ దైవిక రక్షకుడు వంశ పారంపర్యానికి రక్షకుడిగా ఉంటాడు. కులదేవతను ఆరాధించడం అంటే పూర్వీకులను గౌరవించడం, కుటుంబంపై ఉన్న దైవిక రక్షణను గౌరవించడం అని అర్థం. ప్రతి గోత్రం లేదా వంశానికి ఒక ప్రత్యేక దైవం ఉంటారు. వీరు హనుమంతుడు, భైరవుడు లేదా దుర్గాదేవి రూపాలు కావచ్చు. వివాహాలు లేదా ముఖ్యమైన జీవిత ఘట్టాలకు ముందు జరిపే పూజలు, కార్యక్రమాలు, వంశాభివృద్ధి కోసం ఈ దైవం ఆశీస్సులు కోరడంతోనే ప్రారంభమవుతాయి.వివాహాలు, నామకరణం, గృహప్రవేశం వంటి ముఖ్యమైన కార్యక్రమాలకు ముందు కులదేవతలను పూజించాలి. కార్యక్రమాన్ని దైవిక ఆశీస్సులతో ప్రారంభించాలి. పండుగల్లాంటి ప్రత్యేక రోజుల్లో దీపం వెలిగించాలి.వినాయక విగ్రహం పెట్టాలనుకుంటున్నారా? - 'ఇలాంటిదైతే' ధనలాభం ఉంటుందంటున్న జ్యోతిషులు!ఇష్టదేవత - వ్యక్తిగత అనుబంధంఇష్టదేవత అంటే వ్యక్తిగత దైవం అని అర్థం. దైవంతో ఆత్మకు ఉండే ప్రత్యేక అనుబంధం. కృష్ణుడు, దుర్గ, గణేశుడు లేదా శివుడు వంటి దైవ రూపాలతో ఆకర్షణ లేదా అనుబంధం పెంచుకోవడమే ఇష్టదేవతగా చెప్పుకోవచ్చు. ఒక వ్యక్తి ఎవరితోనైతే గాఢమైన ఆధ్యాత్మిక సంభాషణను ఏర్పరచుకుంటారో ఆ దైవం. వ్యక్తి చైతన్యం విస్తరించే కొద్దీ ఇష్టదేవత మారవచ్చు, కాబట్టి ఈ అనుబంధం చాలా వ్యక్తిగతమైనది, ఆత్మ ఉద్ధరణకు దోహదపడేది. ఇష్ట దేవతలందరికీ నిర్దిష్టమైన మంత్రాలు ఉంటాయి. వాటిని జపించడం ద్వారా బంధం మరింత బలపడుతుంది. మీరు మీ కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లే వారితో మాట్లాడండి, మీ ఆశలను, కలలను పంచుకోవడం ద్వారా ప్రసన్నం చేసుకోవచ్చు.గ్రామ దేవత-గ్రామ సంరక్షకుడుగ్రామ దేవత ఒక గ్రామానికి లేదా నివాస ప్రాంతానికి మతపరమైన సంరక్షకుడు. కులదేవతలా కాకుండా, గ్రామ దేవత ఏ ఒక్క కుటుంబానికీ ప్రత్యేకం కాదు. ఒక నిర్దిష్ట గ్రామం లేదా ప్రాంతానికి చెందిన వారి సంప్రదాయం ఈ భావనలో అంతర్గతంగా ఉంటుంది. గ్రామాలు ఎంత చిన్నవైనా సంరక్షక దేవతను ఏర్పాటు చేసుకుంటారు. ప్రతి గ్రామంలో ముత్యాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ, గంగమ్మ, మైసమ్మ ఉంటారు. లింగమంతుల స్వామి, భైరవుడు, కాటమయ్య ఇలా పూజలందుకుంటుంటారు. గ్రామాల్లో ప్రబలే అంటువ్యాధులను దూరంగా ఉంచుతారని, వర్షాలు కురిపిస్తారని, తాము నివసించే ప్రాంతం, గ్రామాలకు రక్షణ కల్పిస్తారని నమ్ముతారు. పండుగలు, జాతరల ద్వారా సామూహికంగా మొక్కులు చెల్లించుకుంటారు. జంతు బలి, కొబ్బరికాయలు, పువ్వులు, పసుపును సమర్పిస్తారు.క్షేత్రపాలకుడు-పవిత్ర భౌగోళిక ప్రాంత సంరక్షకుడుక్షేత్రపాలకుడు అనే పదానికి అక్షరాలా 'ప్రాంత సంరక్షకుడు' అని అర్థం. ఇది సంస్కృత పదాలైన 'క్షేత్ర' (అంటే ప్రాంతం లేదా క్షేత్రం) 'పాల్' (సంరక్షకుడు) నుంచి వచ్చింది. పవిత్ర ప్రాంతాన్ని, ఆలయం సరిహద్దులను ప్రతికూల శక్తుల నుంచి సురక్షితంగా కాపాడడం ఈయన విధి. ప్రాచీన దేవాలయాల్లో క్షేత్రపాలకుని మందిరాలు ప్రత్యేకంగా ఉంటాయి. దైవత్వం మొదట రక్షిస్తుంది, ఆ తర్వాతే ప్రవేశానికి అనుమతిస్తుందని చెప్తుంటారు.అగరుబత్తీలు వెలిగించడం, ఆవనూనె సమర్పించడంతో పాటు ఆలయం లోపలికి వెళ్లే ముందు మందిర ప్రవేశద్వారం వద్ద ఉండే ద్వార పాలకులు, క్షేత్రపాలకులకు నమస్కరించాలి.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## వెండి కవచంలో నిలువెత్తు గణపతి కరువును పారద్రోలిన క్షేత్రమట! ఆనెగుడ్డె వినాయకుడి ఆలయ విశేషాలు ఇవే!

కర్ణాటకలో ప్రశాంతమైన వాతావరణంలో వెలసిన ఆనెగుడ్డె గణపతి ఆలయం. గర్భాలయంలో కొలువైన వెండి గణపతి! నిలుచున్న భంగిమలో దర్శనమిచ్చే గణనాథుడు. తులనాడు సప్తక్షేత్రాలలో ఐదవదిగా భాసిల్లుతున్న ఆనెగుడ్డె గణపతి క్షేత్వరసిద్ధి వినాయక దేవాలయంకర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి జిల్లా, కుందాపుర తాలూకాలోని ఆనెగుడ్డె గ్రామంలో చిన్న కొండపై కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందిన గణపతి క్షేత్రం.స్థల పురాణంఈ ప్రాంతాన్ని కుంభాసి అని కూడా పిలుస్తారు. స్థల పురాణం ప్రకారం, వినాయక స్వామి వారి అనుగ్రహంతో భీముడు కుంభాసురుడిని సంహరించిన ప్రదేశం ఇదేనని విశ్వసిస్తారు. అందుకే ఈ ప్రాంతానికి కుంభాసి అనే పేరు వచ్చిందని స్థల పురాణం చెబుతుంది.పౌరాణిక ప్రాశస్త్యంతులనాడు సప్త క్షేత్రాలలో ఇది ఒకటి. దీనినే ముక్తి స్థల అని కూడా పిలుస్తుంటారు. ఇక్కడ పరశురాముడు సృష్టించిన ఏడు ముక్తి ప్రదేశాలున్నాయి. ఈ సప్త ముక్తి క్షేత్రాలలో ఐదవదిగా ఆనెగుడ్డె భాసిల్లుతోంది. అంతేకాదు పూర్వం అగస్త్య మహర్షి ఇక్కడ తపస్సు చేసి, కరువును నివారించడానికి యజ్ఞం నిర్వహించారని పురాణాలు చెబుతున్నాయి.పాండవులు సంచరించిన ప్రదేశంమహాభారతం ప్రకారం పూర్వం పాండవులు అరణ్యవాసం చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చారట. తీవ్ర కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న ఇక్కడి ప్రజలను చూసి వారు ప్రార్థించగా గౌతమ ముని వచ్చి వరుణ దేవుని సంతృప్తి పరచడానికి యాగం ఆరంభించారట. దానిని భగ్నం చేయడానికి కుంభాసురుడు అనే రాక్షసుడు చేసిన ప్రయత్నాలను తిప్పికొట్టిన భీమసేనుడు వానిని సంహరించారట. కుంభాసురుడు మరణించిన ప్రదేశం కాబట్టి ఈ ప్రదేశాన్ని కుంభాషి అని కూడా అంటారు. అనంతరం యాగం నిర్విఘ్నంగా సాగి ఈ ప్రాంతం మరల సుభిక్షంగా మారిందట! యాగారంభములో పాండవులు ప్రతిష్ఠించిన శ్రీ మహా గణపతి నేటికీ అందరి పూజలు అందుకోవడం విశేషం.పేరు వెనుక అర్థంఆనెగుడ్డె పేరు వెనుక ఓ అర్థం ఉంది. కన్నడ భాషలో 'ఆనె' అంటే ఏనుగు, 'గుడ్డె' అంటే కొండ అని అర్ధం. భక్తులు ఈ క్షేత్రాన్ని వినాయకుని నివాస స్థానంగా భావిస్తారుఆనెగుడ్డె ఆలయ విశేషాలుగర్భాలయంలో నిలువెత్తు రూపంలో పెద్ద శిరస్సు, చెవులతో, నిండైన వెండి కవచంలో చతుర్భుజ గణపతి దర్శనమిస్తారు. స్వామివారి విగ్రహం వెండి కవచంతో ప్రకాశిస్తుంది. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి



వారు వరద హస్తం తో భక్తులకు దర్శనమిస్తూ, కోరిన కోరికలను నెరవేర్చే దైవంగా భక్తుల విశ్వాసాన్ని పొందారుసూర్య చంద్ర పుష్కరిణుఇక్కడ ఒక చిన్న బిలం నుంచి నీరు నిరంతరం ఊరుతూ ఉంటుంది. అయితే పవిత్ర గంగా నది అంతర్వాహినిగా ప్రవహించడం వల్లనే ఈ బిలం నుంచి నిరంతరం నీరు వస్తోందని స్థానికులు అంటారు. ఆలయానికి సమీపంలోనే సూర్య పుష్కరిణి, చంద్ర పుష్కరిణి ఉంటాయి. అలాగే ఇక్కడ సూర్యచంద్రులకు ఆలయాలు కూడా ఉండడం విశేషం.తులాభారంఆనెగుడ్డె క్షేత్రంలో నిర్వహించే తులాభారం సేవ ఎంతో విశిష్టమైనది. భక్తులు తమ మొక్కుబడులను స్వామివారికి సమర్పించుకుని ఆయన ఆశీస్సులు పొందుతాం ఏ.పూజోత్సవాలుప్రతిరోజూ స్వామివారికి వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించడంతో పాటు, సంకటహర చతుర్థి, గణపతి నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.ప్రశాంతమైన కొండపై ప్రకృతి సౌందర్యం మధ్య కొలువై ఉన్న ఈ పవిత్ర గణపతి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది.ఎలా చేరుకోవాలి?కర్ణాటకలోని ఉడిపి నుంచి సుమారు 30 కి.మీ. దూరంలో, కుందాపుర నుంచి సుమారు 8 కి.మీ. దూరంలో ఉన్న ఈ ఆలయానికి చేరుకోవడానికి మెరుగైన రవాణా సౌకర్యాలున్నాయి.ఆనెగుడ్డె శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శిస్తే మోక్షం సిద్ధిస్తుందని భావిస్తుంటారు. మనం కూడా ఆనెగుడ్డె శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులమవుదాం.ఓం శ్రీ మహాగణాధిపతయే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు

## ఆత్మవిశ్వాసంతోనే ఎదుగుదల - పిల్లలను ఎలా డీల్ చేయాలో తెలుసా?



ఆత్మవిశ్వాసం, చిన్నారుల ఎదుగుదలకు ఎంతో కీలకం. ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం కల్పించేది ఇదే. పిల్లల బంగారు భవిష్యత్తుకు నిచ్చెనలా నిలిచే ఈ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే బాధ్యత తల్లిదండ్రులదే. విజయాల్లో పొగడ్తలు ఎంత ముఖ్యమో, ఓటమిలోనూ వారి వెన్నంటే ఉంటూ ప్రేరణ కలిగించడమూ అంతే ముఖ్యం. పిల్లలతో 'నీ కంటే ఎవరూ బాగా చేయలేరనే' ధోరణి సరికాదు. ఇలా చేస్తే, అదే భావన వారి మనసులో నిక్షిపమై, భవిష్యత్తులో సవాళ్లను అధిగమించడంలో మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా ఇది పిల్లల్లో దూకుడు, కోపం సమస్యలకు దారితీస్తుందంటున్నారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందాలంటే 'ఏదైనా చేసేయగలదు' అనడం కంటే 'వాళ్లంతట వాళ్లే చేయగలమనే' నమ్మకం కల్పించాలని సూచిస్తున్నారు.శ్రమను గుర్తించండి : ప్రయత్నం ఏదైనా పిల్లల శ్రమను తల్లిదండ్రులు గుర్తించాలి. గెలిచినప్పుడు పొగిడి, ఓడినప్పుడు నొచ్చుకునేలా మాట్లాడకూడదు. ఫలితం, ఎలా ఉన్నా అభినందిస్తే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. తమ విలువ గెలుపు, ఓటమిపై ఆధారపడి లేదని వారు గుర్తిస్తారు.బాధ్యతలు అప్పగించి : పిల్లలకు చిన్న చిన్న బాధ్యతలు అప్పగించి, సొంతంగా పూర్తి చేసేలా వారిలో ఆత్మవిశ్వాసం పెంచొచ్చు. ఆ పనుల్లో తల్లిదండ్రులు భాగస్వామ్యం ఉండకూడదు. వయసు పెరిగే కొద్దీ ఇంటి నిర్ణయాల్లో వారి అభిప్రాయం తీసుకోవాలి. ఫలితంగా, తల్లిదండ్రులు తమను నమ్ముతున్నారనే భావన కలుగుతుంది.దంపతుల మధ్య బంధం బలపడాలంటే - ఆ 'భరోసా' ఇస్తే చాలంటున్న నిపుణులు!నిర్ణయాలు తీసుకోవడంలో పిల్లలకు పూర్తి స్వేచ్ఛనివ్వాలి. అప్పుడే వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. ఫలితంతో సంబంధం లేకుండా వారి ప్రయత్నాన్ని అభినందించాలి. చాలా విషయాలు తల్లిదండ్రులను చూసే పిల్లలు నేర్చుకుంటారు. కాబట్టి, పని ఒత్తిడిని పిల్లలపై చూపించకూడదు. సమస్యలు వచ్చినప్పుడు ప్రశాంతంగా, ఓపికగా ఉంటే, ఆత్మవిశ్వాసంతో ఎలా ఉండాలో నేర్చుకుంటారు.- డాక్టర్ ఉమాజ్యోతి, సైకియాట్రీఇతరులతో పోల్చొద్దు : పిల్లలు విజయం సాధించినప్పుడు పొగడటమే కాదు, ఓటమి బాధను తగ్గించేలా తల్లిదండ్రులు ప్రవర్తించాలి. కొన్ని సందర్భాల్లో శ్రమకు తగిన ఫలితం రాకపోవచ్చు. అలాంటప్పుడు ఇతరులతో పోలుస్తూ మాట్లాడకూడదు. ఇది వారిని తీవ్ర నిరాశకు గురిచేసి, భవిష్యత్తులో మానసిక అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది.సమస్యలు ఎదుర్కోనివ్వండి : పాఠశాలలో ఉపాధ్యాయులు మందలించినా, స్నేహితులతో గొడవైనా, హోంవర్క్ చేయడం మర్చిపోయినా తల్లిదండ్రులు వారి తరపునే మాట్లాడుతుం టారు. ఇలా చేయకూడదు. చిన్న చిన్న సమస్యల పరిష్కారాన్ని వారికే వదిలేయాలి. ఇలా చేస్తే తప్పొప్పులు తెలుసుకోవడంతో పాటు సమస్యలను ంగా ఎదుర్కోవడం అలవాటవుతుంది.పరధ్యానంగా ఉండొద్దు : పిల్లలు చెప్పే విషయాలు, సమస్య లను తల్లిదండ్రులు శ్రద్ధగా విని పరిష్కారాన్ని విశ్లేషించాలి. పరధ్యానంగా, సెల్?ఫోన్, టీవీ చూస్తూ బిజీగా ఉన్నట్లు వినొద్దు. ఇలా చేస్తే తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదనే భావన కలిగి, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.

గడిపే సమయం ముఖ్యమే : మాటల ద్వారా పిల్లలకు ఇచ్చే ప్రేరణ కంటే గడిపే సమయమే చాలా ముఖ్యం. రోజుకి కనీసం 10 నిమిషాలు మాట్లాడినా, ఆటలాడినా, కలిసి వాకింగ్?కి వెళ్లిన వారిలో భరోసాను నింపుతుంది. ఏదైనా సాధిస్తామనే ఆత్మవిశ్వాసం వారిలో కలుగుతుంది. ముఖ్యంగా, ఏళ్లు దాటిన పిల్లలకు తండ్రి అందుబాటులో ఉండటం ముఖ్యం. తండ్రి మాట్లాడే ప్రతి మాట వారిపై ప్రభావం చూపిస్తుంది. కుటుంబ అవసరాలు తీర్చడమే కాదు, ఓ తండ్రిగా పిల్లల మనసులో

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



## భారత్, జపాన్ మ్యాచ్‌కు భారీ వర్షం ముప్పు.. రద్దయితే టీమిండియా సెమీస్ చేరేనా..?




హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత మహిళల క్రికెట్ జట్టు ఇటీవల మహిళల ఆసియా కప్ గెలిచి అద్భుతమైన ఆత్మవిశ్వాసంతో ఆసియా క్రీడల బరిలోకి దిగింది. నిస్సిన్ వేదికగా గల కొరోగీ స్పోర్ట్స్ పార్క్ (మైదానంలో జపాన్ జట్టుతో జరిగే నాకౌట్ పోరుతో భారత్ తన వేటను ప్రారంభించనుంది. పురుషుల విభాగంలా కాకుండా, మహిళల టోర్నమెంట్‌లో అగ్రశ్రేణి జట్లు నేరుగా క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లతోనే పోటీలను మొదలుపెడతాయి. ఇందులో విజయం సాధిస్తే టీమిండియా సెమీఫైనల్ చేరి బంగ్లాదేశ్ జట్టును ఢీకొంటుంది. మొదటి రోజే వర్షం అంతరాయం కలిగించడంతో బంగ్లాదేశ్, చైనా జట్ల పోరు ఒక్క బంతి కూడా పడకుండానే నిలిచిపోయింది. దీంతో నిర్వాహకులు ర్యాంకింగ్స్ ఆధారంగా బంగ్లాదేశ్‌ను విజేతగా ప్రకటించి సెమీస్ చేర్చారు. మరోవైపు పాకిస్థాన్, థాయ్‌లాండ్ సమరం వర్షం కారణంగా 11 ఓవర్లకు కుదించగా, పాక్ విజయం సాధించి ముందంజ వేసింది. ఐచి ప్రాంతంలో వాతావరణం ఏమాత్రం ఆశాజనకంగా లేదు. మ్యాచ్ జరిగే సమయంలో దాదాపు 86 శాతం వర్షం కురిసే అవకాశం ఉందని అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఉష్ణోగ్రత 31 డిగ్రీల సెల్సియస్ వద్ద కొనసాగుతుండగా, ఆకాశం 39 శాతం మేఘావృతమై ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ వరుణుడి ప్రతాపంతో మ్యాచ్ పూర్తిగా రద్దయితే విజేతను ఎలా నిర్ణయిస్తారనే దానిపై టోర్నీ నిబంధనలు స్పష్టత ఇస్తున్నాయి. ఆసియా క్రీడల రూల్స్ ప్రకారం ఏదైనా మ్యాచ్ వర్షార్పణమైతే, ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ ఆధారంగా ఉన్నత స్థానంలో ఉన్న జట్టు మరుసటి రౌండ్‌కు అర్హత సాధిస్తుంది.

ప్రస్తుత అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు మూడో స్థానంలో కొనసాగుతుండగా, ప్రత్యర్థి జపాన్ ఏకంగా 39వ ర్యాంకు వద్ద ఉంది. వర్షం వల్ల మ్యాచ్ రద్దయినప్పటికీ భారత్‌కు ఎలాంటి నష్టం వాటిల్లదు. మెరుగైన ర్యాంకింగ్ కారణంగా హర్మన్‌ప్రీత్ సేన నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ బంగ్లాదేశ్‌తో జరగబోయే సెమీస్ పోరుకు కూడా వర్షం అడ్డంకిగా మారి రద్దయినా, భారత్ ఇదే ర్యాంకింగ్ నిబంధన ఆధారంగా ఫైనల్ చేరుకుంటుంది.స్మృతి మంధాన షఫాలీ వర్మ ( వంటి విధ్వంసకర ఓపెనర్లతో పాటు మిడిలార్డర్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ జట్టుకు కొండంత బలంగా ఉన్నారు. ఆసియా ఖండంలోని ప్రత్యర్థి జట్లపై భారత్‌కు అద్భుతమైన రికార్డు ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్‌లను గెలిపించగల నాణ్యమైన బౌలింగ్ విభాగం ఉండటంతో స్వర్ణ పతకం సాధించే ఫేవరెట్‌గా భారత అమ్మాయిలు బరిలోకి దిగుతున్నారు. వాతావరణం సహకరించి ఆట సాగినా, లేక వర్షం అడ్డుపడినా తదుపరి దశకు చేరుకునే అవకాశం భారత్‌కే బలంగా ఉంది

## బంగారం ధరల్లో ఊహించని మార్పు





బంగారం, వెండి ధరలు మళ్లీ యూటర్న్ తీసుకున్నాయి. వినియోగదారులకు ఊహించని విధంగా షాకిస్తున్నాయి. రోజురోజుకు తీపి కబురు చెబుతూ భారీగా దిగి వచ్చిన ధరలు.. ఒక్కసారిగా ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం, వెండి ధరలు ఎప్పుడు పెరుగుతాయో.. ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిన్న ఒక్క రోజే ధరలు భారీ స్థాయిలో పెరగడం కొనుగోలు దారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తులంపై సుమారు 3 వేల రూపాయలకుపైగా పెరిగింది. అదే విధంగా వెండిపై స్వల్పంగా పెరిగింది. తాజాగా సెప్టెంబర్ 4వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద కొనసాగుతున్నాయి.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,510 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,560 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,670 వద్ద ట్రేడవుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,20,110 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి ధరల విషయానికొస్తే.. రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతోంది. అయితే బంగారం కంటే వెండి కొంత ఊరటనిస్తోంది. ధరలలో పెద్దగా ప్రభావం చూపడం లేదు.




## 3వ టీ20లోనూ టీమిండియాదే విక్టరీ.. సిరీస్ క్లీన్ స్వీప్..

ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మూడో టీ20లో భారత్ 127 పరుగుల తేడాతో విజయం సాధించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో 222 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘనిస్తాన్ 14.1 ఓవర్లలో 94 పరుగులకే ఆలౌట్ అయింది. నితీష్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయ్ చెరో మూడు వికెట్లు తీయగా, అక్షర్ పటేల్ రెండు వికెట్లు, జస్ప్రీత్ బుమ్రా, యశ్ ఠాకూర్ చెరో వికెట్ పడగొట్టారు.అత్యంత వేగంగా సెంచరీ సాధించిన భారత ఆటగాడిగా అభిషేక్ శర్మ నిలిచాడు. అతను 30 బంతుల్లోనే ఈ మైలురాయిని చేరుకుని, రోహిత్ శర్మ రికార్డును బద్దలు కొట్టాడు. 2017లో ఇండోర్‌లో శ్రీలంకపై రోహిత్ 35 బంతుల్లో సెంచరీ సాధించాడు.అభిషేక్ శతకం, శాంసన్ హాఫ్ సెంచరీ..భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. అభిషేక్ 34 బంతుల్లో 108 పరుగులు చేయగా, సంజు సామ్సన్ 35 బంతుల్లో 50 పరుగులు చేశాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 59 బంతుల్లో 142 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.ఆఫ్ఘనిస్తాన్ తరఫున అజ్మతుల్లా ఉమర్జాయ్ రెండు వికెట్లు తీయగా, రషీద్ ఖాన్, అబ్దుల్లా అహ్మద్జాయ్ చెరో వికెట్ తీసుకున్నారు. భారత్ తరఫున ముగ్గురు ఆటగాళ్లు రనౌట్ అయ్యారుఇరుజట్ల ప్లేయింగ్ 11..

భారత్ -- సంజు శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, యశ్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా.ఆఫ్ఘనిస్థాన్- ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), సెదిఖుల్లా అటల్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, దర్విష్ రసూలీ, నూర్-ఉల్-రహమాన్, అజ్మతుల్లా ఉమర్‌జాయ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, ముజీబ్ ఉర్ రహక్, ఫూజుల్ రహక్.

## టీమిండియాతో తలపడే జట్లు ఇవే..?







ఆసియా గేమ్స్ షెడ్యూల్ వచ్చేసిందిగా..

ఆసియా గేమ్స్ 2026 సెప్టెంబర్ 19న జపాన్‌లో ప్రారంభం కానున్నాయి. ఈసారి, ఈ క్రీడలు జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతున్నాయి. ముఖ్యంగా, ఆసియా క్రీడలలో క్రికెట్‌ను మరోసారి చేర్చిన సంగతి తెలిసిందే. చైనాలో జరిగిన గత క్రీడలలో క్రికెట్‌ను మొదటిసారిగా చేర్చారు. పురుషుల, మహిళల విభాగాలలో భారత్ స్వర్ణ పతకాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు, భారత జట్టు మరోసారి స్వర్ణం గెలవాలని లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అయితే, స్వర్ణ పతకం వైపు భారత జట్టు ప్రయాణం ఎలా ఉండబోతోంది? ఆసియా గేమ్స్ షెడ్యూల్ విడుదల కావడంతో ఈ విషయం ఇప్పుడు వెల్లడైంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం నాడు ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్ల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొదట మహిళల క్రికెట్, ఆ తర్వాత పురుషుల క్రికెట్ ఆడతారు. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19న ప్రారంభం కానున్నప్పటికీ, క్రికెట్ మ్యాచ్‌లు సెప్టెంబర్ 17న మొదలవుతాయి. ఎనిమిది జట్లతో మహిళల క్రికెట్ సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు జరగనుండగా, 10 జట్లతో పురుషుల క్రికెట్ సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 3 వరకు జరుగుతుంది.జపాన్‌తో తలపడనున్న భారత మహిళల జట్టు..భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు రెండు ఈవెంట్లలోనూ నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు ప్రవేశించాయి. మహిళల ఈవెంట్ నేరుగా క్వార్టర్ ఫైనల్ రౌండ్‌తో ప్రారంభమవుతుంది. నాలుగో క్వార్టర్ ఫైనల్‌లో భారత జట్టు ఆతిథ్య జపాన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 18న సాయంత్రం 5:30 గంటలకు (ఌూ) జరుగుతుంది. ఆ తర్వాత, సెప్టెంబర్ 20న రెండు సెమీఫైనల్స్ జరుగుతాయి. సెప్టెంబర్ 22న కాంస్య పతకం కోసం మ్యాచ్, ఆ తర్వాత స్వర్ణ పతకం కోసం ఫైనల్ జరుగుతుంది.పురుషుల క్రికెట్ షెడ్యూల్..

పురుషుల క్రికెట్ విషయానికి వస్తే, దీనిని రెండు భాగాలుగా విభజించారు. మొదటగా, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, జపాన్, హాంగ్ కాంగ్, మలేషియా, ఒమన్ జట్లు పాల్గొనే గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ గ్రూప్ దశ మ్యాచ్‌లు సెప్టెంబర్ 24 నుంచి 26 తేదీల మధ్య నిర్వహించబడతాయి. ఆ తర్వాత, సెప్టెంబర్ 28న క్వార్టర్-ఫైనల్స్ ప్రారంభమవుతాయి. ఈ రౌండ్‌లో భారత జట్టు బరిలోకి దిగనుంది. అయితే, గ్రూప్ దశ ముగిసిన తర్వాతే భారత్ ఏ జట్లతో తలపడుతుందో తెలుస్తుంది.

## పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి గుడ్ న్యూస్.. ఒకేసారి అకౌంట్లోకి రూ.10 లక్షలు..






దేశంలోని ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పీఎఫ్ వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీని వల్ల కొత్తగా 51 లక్షల మంది ఉద్యోగులకు పీఎఫ్ ప్రయోజనాలు దక్కనున్నాయి. చివరిసారిగా 2014లో రూ.7500 నుంచి రూ.15 వేలకు పీఎఫ్ శాలరీ లిమిట్ పెంచారు. ఇప్పుడు 12 ఏళ్ల తర్వాత ఒకేసారి రూ.10 వేలు పెంచి రూ.25 వేలుగా నిర్ణయించారు. దీంతో రూ.25 వేల వరకు జీతం పొందేవారు తప్పనిసరిగా పీఎఫ్ పరిధిలోకి రానున్నారు. వారికి కూడా పెన్షన్, జీవిత బీమా ప్రయోజనాలు లభించనున్నాయి. అయితే పీఎఫ్ వేతన పరిమితి పెరగడం వల్ల ఉద్యోగులకు ఏయే లాభాలు ఉంటాయనే విషయాలు ఇప్పుడు చూద్దాం.బీమా సౌకర్యం రూ.10 లక్షలకు పెరుగుతుందా..?

పీఎఫ్ శాలరీ లిమిట్ రూ.25 వేలకు పెంచేందుకు బుధవారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నాయి. అయితే దీని వల్ల పెన్షన్లు, బీమా పరిమితి కూడా పెరిగే అవకాశముంది. పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి కేంద్రం పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. పదేళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి 60 ఏళ్ల తర్వాత ప్రతీ నెలా పింఛన్ అందుతుంది. ఈ పింఛన్ ఎంత అందుతుందనేది మీ శాలరీని బట్టి ఉంటుంది. శాలరీ ఎక్కువ ఉంటే పెన్షన్ సొమ్ము ఎక్కువ అందుతుంది. ఇప్పుడు శాలరీ లిమిట్‌ను పెంచడం వల్ల పెన్షన్ సొమ్ము కూడా ఆటోమేటిక్‌గా పెరగనుంది. దాదాపు 67 శాతం వరకు పెన్షన్ సొమ్ము పెరిగే అవకాశం ఉంది. ఇక పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం లైఫ్ ఇన్సూరెన్స్ ప్రయోజనం అందిస్తోంది. ప్రస్తుతం దీని పరిమితి రూ.7 లక్షలుగా ఉండగా.. ఇప్పుడు రూ.10.50 లక్షలకు పెరుగుతుందని అంచనా. ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసిన ర్వాత దీనిపై స్పష్టత రానుంది.

పెన్షన్ కూడా పెరిగే అవకాశం

ప్రస్తుతం ఉన్న రూ.15 వేల పరిమితి ఆధారంగా బీమా పరిమితిని నిర్ణయిస్తున్నారు. ఇప్పుడు రూ.25 వేలకు పెరగడం వల్ల బీమా సొమ్ము కూడా పెరుగుతుంది. ప్రస్తుత ఈపీఎఫ్ఓ నిబంధనల ప్రకారం ఉద్యోగి సర్వీసులో ఉన్నప్పుడు మరణిస్తే కనీసం రూ.2.5 లక్షలు, గరిష్టంగా రూ.7 లక్షలు కుటుంబసభ్యులకు అందుతుంది. అదే విధంగా పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. జీతంను బట్టి

## యూపీఐ వాడేవారికి కేంద్రం శుభవార్త.. ఈ ఏడు లావాదేవీలు పూర్తిగా ఫ్రీ

కేంద్ర ప్రభుత్వం వ్యాపారులకు యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలను అమలు చేయనున్న విషయం తెలిసిందే. అక్టోబర్ 15వ తేదీ నుంచి ఈ కొత్త విధానం ప్రవేశపెట్టనున్నారు. దీంతో రూ.2 వేలుపైబడి కస్టమర్ నుంచి స్వీకరించే యూపీఐ పేమెంట్స్‌కు వ్యాపారులు బ్యాంకులు, పేమెంట్ ఆపరేటర్లకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీని వల్ల కస్టమర్లపై ఎలాంటి భారం పడకపోయినప్పటికీ.. వీటిని చెల్లించాల్సిందిగా కస్టమర్లను వ్యాపారులు బలవంతపెట్టే అవకాశం కూడా లేకపోలేదు. దీంతో సామాన్య ప్రజల్లో ఒకింత ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఏడు రకాల యూపీఐ లావాదేవీలు ఎలాంటి టెన్షన్ లేకుండా ఉచితంగా నిర్వహించుకోవచ్చు. ఆర్బీఐ, ఎన్‌పీసీఐ నిబంధనల ప్రకారం ఇవి పూర్తిగా ఉచితం. వీటిపై ఒక్క రూపాయి కూడా మీరు ఛార్జీలు




చెల్లించాల్సిన అవసరం లేదు. ఆ ఏడు లావాదేవీలు ఏంటో ఇప్పుడు చూద్దాం.ఈ 7 లావాదేవీలు పూర్తిగా ఫ్రీ..

-ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి యూపీఐ రోజువారీ నగదు లిమిట్ వరకు ఎంత అయినా పంపించుకోవచ్చు. ఈ ట్రాన్సాక్షన్లకు ఎటువంటి ఛార్జీలు పడవు. ఇవి పూర్తిగా ఉచితం. ఇక ఇతరుల నుంచి మీరు అందుకునే సొమ్ముపై కూడా ఎలాంటి ఛార్జీలు పడవు-టీ షాప్, కిరాణా షాప్ వంటి చిన్న వ్యాపారుల వద్ద నెలకు రూ.లక్ష వరకు చేసే నగదు బదిలీపై ఎలాంటి ఛార్జీలు పడవు. దీంతో ఎలాంటి చింత లేకుండా చేసుకోవచ్చు.-ఇక వ్యాపారుల వద్ద రూ.2 వేలలోపు చేసే యూపీఐ పేమెంట్స్‌కు ఎలాంటి ఛార్జీలు పడవు. రూ.2వేలుపైబడి పంపితేనే వ్యాపారికి ఎండీఆర్ ఛార్జీలు పడతాయి.-ప్రభుత్వ చలాన్లు, పన్నులు, సేవలు, నిధులకు సంబంధించి చేసే యూపీఐ లావాదేవీలకు పూర్తిగా ఉచితం. కేవలం యుటిలిటీ బిల్లులకు మాత్రమే ఛార్జీలు పడతాయి-యూపీఐ ఆటో మ్యాండేట్ లావాదేవీలు పూర్తిగా ఉచితం. యుటిలిటీ బిల్లులు, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు, సిప్‌లకు ఆటో పేమెంట్ మోడ్‌లో చెల్లింపులు చేస్తుంటే

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# ఎన్ని సినిమాలు చేసాం అన్నది కాదు..



చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.హీరోయిన్స్ చాలా మంది తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని తపన పడుతుంటారు. ఛాలెంజింగ్ రోల్స్ వస్తే తమ సత్తా చాటాలని ఎప్పుడు ఎదురుచూస్తుంటారు. మరికొంతమంది గ్లామర్ రోల్స్ చేస్తూ ఆడియన్స్ ను మెప్పిస్తున్నారు. తాజాగా ఓ ముద్దుగుమ్మ వరుసగా సినిమాలు చేయడం కంటే ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేయడమే ముఖ్యం అంటుంది ఆ ముద్దుగుమ్మ. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు ఆషికా రంగనాథ్ ఎక్కువగా కన్నడ సినిమాల్లో నటిస్తూ పాపులర్ అయ్యింది. ఆతర్వాత తెలుగు, తమిళ చిత్రాలలో కూడా కనిపించింది. ఈముద్దుగుమ్మ 1996 ఆగస్టు 5న కర్ణాటకలోని తుమకూరులో రంగనాథ్, సుధా రంగనాథ్ దంపతులకు జన్మించింది. ఈ అమ్మడికి అనూషా రంగనాథ్ అనే అక్క ఉంది, ఆమె కూడా కన్నడ చిత్రాలలో నటించి మెప్పించింది. ఆషికా ఫ్రీస్టైల్, బెల్లీ డ్యాన్స్, వెస్ట్రన్ డ్యాన్స్‌లో శిక్షణ పొందింది. 2014లో క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో రన్నర్-అప్‌గా నిలిచింది.ఆషికా 2016లో కన్నడ చిత్రం క్రేజీ బాయ్తో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో ఈ చిన్నదాని నటనకు సైమా అవార్డ్‌లో ఉత్తమ డెబ్యూ నటిగా నామినేషన్ లభించింది. ఆ తర్వాత రాంబో 2 , రేమో, మధగజ చిత్రాలలో నటించింది. చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.దమూరి కల్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత నాగార్జునతో నా సామిరంగ (2024)లో నటించి తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ప్రస్తుతం ఆగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.ఇదిలా ఉంటే తాజాగా ఆషిక చేసిన సినిమాల్లో నటించడం కంటే నాకు పాత్రలే ముఖ్యం అంటుంది. హీరోయిన్‌గా అవకాశాలు రాచాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.వడం ఒక ఎత్తైతే వచ్చిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపంచాలనేదే నా కోరిక. స్టార్ హీరోల సినిమాల్లో నటించడం కంటే.. తన ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో మెరవడం ముఖ్యం అంటూ చెప్పుకొచ్చింది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంది ఈ చిన్నది.




# ఒకే ఒక్క సినిమాతో ఆకట్టుకుంది.. కట్ చేస్తే కనిపించకుండాపోయింది

చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు. అలాగే పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.?ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్ మీడియాలో తన అందాలతో కుర్రకారును కవ్విస్తున్న ఆ చిన్నది ఎవరో కాదు.. తెలుగులో ఒకే ఒక్క సినిమా చేసి పాపులర్ అయ్యింది.. ఆమె పేరు సంయుక్త హెగ్డే . యంగ్ హీరో నిఖిల్ నటించిన కిరాక్ పార్టీ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్

# థియేటర్లలో ఉండగానే ఓటీటీలోకి వచ్చేసిన 'ఇరుముడి'.. రవితేజ బ్లాక్ బస్టర్ సినిమాను ఎక్కడ చూడొచ్చంటే?



మాస్ మహరాజా రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ డివోషనల్ థ్రిల్లర్ సినిమా సంచలన విజయం సాధించింది. ట్రేడ్ నిపుణులు సైతం ఆశ్చర్యపోయేలా కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధించి బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టింది. ఇప్పటికే ఈ ఇరుముడి సినిమా రూ. 250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించినట్లు తెలుస్తోంది. కాగా థియేటర్లలో ఈ సినిమా రిలీజై దాదాపు నెల రోజులు కావస్తోంది. అయినా ఇప్పటికీ రవితేజ సినిమాకు హౌస్ ఫుల్ కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చోట్ల గుంపులు గుంపులుగా ట్రాక్టర్లలో వెళ్లి మరీ ఈ సినిమాను చూసేస్తున్నారు. అయితే ఇలా థియేటర్లలో ఉండగానే ఇరుముడి సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఇరుముడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ శుక్రవారం (సెప్టెంబర్ 18) అర్ధరాత్రి నుంచే ఇరుముడి సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఇరుముడి సినిమా అందుబాటులోకి వచ్చింది.మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించగా, కూతురిగా బేబీ నక్షత్ర క్యూట్ యాక్టింగ్ తో మెప్పించింది. సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందించారు. కాగా ఈ సినిమాలోని పాటలు ఛార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. ముఖ్యంగా మల్లెపూల పల్లకి సాంగ్ థియేటర్లలో వచ్చినప్పుడు



# గణేషుని పూజా ప్రసాదాన్ని నిరాకరించిన 'రామయణం' హీరో రణ్‌బీర్ కపూర్..

బాలీవుడ్ చాక్లెట్ హీరో రణబీర్ కపూర్ ప్రస్తుతం 'రామాయణం' చిత్రంలో నటిస్తున్నాడు. ఇందులో ఆయన శ్రీరాముడిగా నటిస్తున్నాడు. న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి సీతగా కనిపించనుంది. ఇటీవలే 'రామాయణం' నుంచి రిలీజైన 'జై జై రామ్' పాటకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే ఇంతలోనే రణబీర్‌కు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో వినాయకుడిని దర్శనం చేసుకున్న తర్వాత రణబీర్ ప్రసాదం తీసుకోవడానికి నిరాకరిస్తూ కనిపించారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. దీనిని చూసిన నెటిజన్లు రామయాణం హీరోపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ఇప్పటిది కాదు, 2023 నాటిది. ఆ వీడియోలో రణబీర్ కపూర్ వినాయకుడిని దర్శనం చేసుకున్న తర్వాత అక్కడున్న పూజారి హీరోకు ప్రసాదం ఇస్తారు. అయితే దీనిని స్వీకరించిన 'రణ్ బీర్ పూర్ ఇప్పుడు 'నేను డైట్‌లో ఉన్నాను, మీరే తినండి' అంటూ తన చేతిలో ఉన్న ప్రసాదాన్ని మరొక వ్యక్తికి ఇచ్చాడు రణ్ బీర్ కపూర్.ఈ పాత వీడియో మళ్లీ వెలుగులోకి వచ్చిన తర్వాత, కొంతమంది సోషల్ మీడియా యూజర్లు రణబీర్‌ను విమర్శిస్తున్నారు. ప్రసాదాన్ని నిరాకరించడం సరైన పద్ధతి కాదంటూ కొందరు రణ్ బీర్ ను ట్రోల్ చేస్తున్నారు.ఇదే క్రమంలో రామాయణం సినిమాను కూడా ప్రస్తావిస్తున్నారు. 'బీఫ్ తినే వ్యక్తి ప్రసాదం ఎలా తింటాడు, పైగా అతనికి శ్రీరాముడి పాత్ర ఇచ్చారు' అని కొందరు నెటిజన్లు తీవ్రంగా రణ్ బీర్ కపూర్ ను విమర్శిస్తున్నారు.నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడి పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి పల్లవి సీతగా, యశ్ రావణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా, రవి దూబే లక్ష్మణుడిగా కనిపించనున్నారు. 'రామాయణం' రెండు భాగాలుగా విడుదల కానుంది మరియు మొదటి భాగం 2026 దీపావళికి విడుదలయ్యే అవకాశం ఉంది.

# చిరంజీవి మూడు సినిమాలు రీమేక్ చేసి బ్లాక్ బస్టర్ కొట్టిన ఇద్దరు స్టార్ హీరోలు



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన చిత్రం రుద్రవీణ. 1988లో విడుదలైన ఈ సినిమా, ఆ సమయంలో చిరంజీవికున్న మాస్ ఇమేజ్‌కు భిన్నంగా, ఒక సామాజిక అంశాన్ని ఎంచుకుని తెరకెక్కింది. కె. బాలచందర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కుల వివక్ష, అంటరానితనం, సమాజ సేవ, తండ్రీ కొడుకుల మధ్య సంఘర్షణ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. చిరంజీవి తన సూర్యం పాత్రలో అద్భుతమైన నటన కనబరిచినా, వాణిజ్యపరంగా ఆశించిన విజయం సాధించలేకపోయింది. అయినప్పటికీ, ఈ చిత్రం జాతీయస్థాయిలో నర్గీస్ దత్ అవార్డును గెలుచుకుంది. ఇళయరాజాకు ఉత్తమ సంగీత దర్శకుడిగా, ఎస్పీ బాలసుబ్రమణ్యానికి ఉత్తమ గాయకుడిగా జాతీయ అవార్డులు వచ్చాయి. రాష్ట్రస్థాయిలో నంది అవార్డులు కూడా దక్కాయి.రుద్రవీణ విడుదలైన అదే 1988లో, ఈ చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేశారు. ఆశ్చర్యకరంగా, దర్శకుడు మళ్లీ కె. బాలచందరే. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో ఉన్నాల్ ముడియుమ్ తంబి పేరుతో ఈ చిత్రం రూపొందించబడింది. తెలుగులో చిరంజీవి చేసిన సూర్యం పాత్రను తమిళంలో కమల్ హాసన్ ఉదయమూర్తిగా పోషించారు. ఈ రీమేక్ లోని మరో విశేషం ఏమిటంటే, తండ్రి పాత్రను రెండు భాషలలోనూ సీనియర్ నటుడు జెమినీ గణేశన్ పోషించారు. అలాగే, తెలుగు రుద్రవీణకు సంగీతం అందించిన ఇళయరాజానే తమిళ వెర్షన్‌కు కూడా సంగీతం అందించడం వల్ల, కథతో పాటు సంగీత ప్రపంచం కూడా తమిళంలో కొనసాగింది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది, కమల్ హాసన్ నటనకు మంచి గుర్తింపు లభించింది.రుద్రవీణ లాంటి క్లాస్ సినిమా తర్వాత అదే 1988లో చిరంజీవి నటించిన యముడికి మొగుడు ఒక పక్కా కమర్షియల్ బ్లాక్‌బస్టర్. ఈ చిత్రంలో చిరంజీవి కాళీ, బాలరాజు అనే ద్విపాత్రాభినయం చేశారు. యమలోకం, భూలోకం మధ్య సాగే ఈ ఫాంటసీ కథాంశం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. కైకాల సత్యనారాయణ యముడిగా, అల్లు రామలింగయ్య చిత్రగుప్తుడిగా నటించి హాస్యాన్ని పండించారు. రాజ్-కోటి అందించిన సంగీతం, వేటూరి పాటలు సినిమా విజయానికి దోహదపడ్డాయి. ఈ భారీ విజయం సాధించిన చిత్రాన్ని 1990లో తమిళంలో రజనీకాంత్ కథానాయకుడిగా అతిశయ పిరవి పేరుతో రీమేక్ చేశారు. ఎస్.పి. ముత్తుంగీతం అందించారు. తెలుగులో చిరంజీవి పోషించిన కాళీ, బాలరాజు పాత్రలను తమిళంలో రజనీకాంత్ చేశారు. తెలుగులో రాజ్-కోటి సంగీతం అందించగా, తమిళంలో ఇళయరాజా సంగీతం అందించడం ఇక్కడ గమనించదగ్గ విషయం. ఈ చిత్రంలోని కింగ్ కాంగ్ అనే మరుగుజ్జు నటుడి డ్యాన్స్ సన్నివేశం చాలా సంవత్సరాల తర్వాత ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యి, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టింది. అయితే, ఈ రీమేక్ రజనీకాంత్‌కు పెద్ద విజయాన్ని అందించలేకపోయింది.

# ఊహించని ట్విస్ట్.. డాన్సర్స్ అసోసియేషన్ టెంపరరీ ప్రెసిడెంట్‌గా రఘు మాస్టర్



డాన్సర్స్ అసోసియేషన్ వివాదం కీలక మలుపు తిరిగింది. రఘు మాస్టర్‌ను టెంపరరీ ప్రెసిడెంట్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. ఆ తర్వాత రఘు మాస్టర్ మాట్లాడుతూ.. డాన్సర్, మాస్టర్ కాదు.. ఇక్కడ అందరూ మెంబర్స్.. మనకు యూనియన్ కావాలి.. అది ముందుకెళ్లాలి. సుమలత గారితో మాట్లాడినపుడు కూడా ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటున్నామా లేదా.. ఏం జరుగుతుందనేది మనం అందరికీ చెప్తున్నామా లేదా అనేది అడిగాను అని అన్నారు. అలాగే అందరికీ వైరల్ అయింది ఏంటంటే.. వాళ్లకు ఫెడరేషన్ సపోర్ట్ లేదనే ప్రెస్ నోట్ రిలీజ్ చేసినపుడు మీరు ఇచ్చే హామీ ఏంటి...? అని ప్రశ్నించారు రఘు. సుమలత చేసే పనులు నాకు నచ్చుతాయి.. కానీ అందరితో ఉంటూ ట్రాన్స్‌పరెంట్‌గా ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.. ఇక్కడికి ఇన్‌ఫ్లూయెన్స్ అయి ఎవరూ రాలేదు.. ఇది మిస్ యూజ్ కాకుండా దీన్ని త్వరగా ముందుకు తీసుకెళ్లేలా నేను వచ్చాను అన్నారు. అలాగే నేను ప్రెసిడెంట్‌గా పోటీ పడుతున్నానని అనుకున్నారు కానీ అలా రాలేదు ఇక్కడికి.. నేనైనా శేఖర్ అయినా, జానీ వచ్చినా సరే ఎవరైనా యూనియన్ కోసమే పని చేయాలి.వేజెస్ ప్రాబ్లమ్‌లో మనల్ని పక్కన బెడుతున్నారు.. ఇదే

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224